RNI NO. TELTEL/2022/83470

● manasakshi.in

మనసాక్షి

మీకోసం

తెలుగు దినపత్రిక

ఎడిటర్: మల్లె నాగిరెడ్డి

కంటతడి పెట్టుకున్న స్పీకర్ గడ్డం ప్రసాద్

-2లో

తెలంగాణలో 'సర్' గడువు మరోసారి పొడిగింపు

-2లో

నల్గొండ | హైదరాబాద్ | సంపుటి : 5. సంచిక :7 | మంగళవారం 08 సెప్టెంబర్ 2026 | పేజీలు 8 | వెల: రూ.1.00 | epaper.manasakshi.in

ఇది శాసనసభ కాదు..

కొరవసభ..

- సమావేశాల ప్రారంభానికి ముందు ఉద్రిక్తత
- హామీల అమలుపై బీఆర్ఎస్ నేతల నిరసన
- నల్ల టీషర్టులు ధరించి అసెంబ్లీకి నేతలు
- నినాదాలు, ప్లకార్డులతో మూకుమ్మడి నిరసన
- పోలీసులు అడ్డుకోవడంతో వాగ్వాదం, తోపులాట
- అసెంబ్లీ మెయిన్ గేటు వద్ద హరీశ్‌రావును అరెస్ట్
- మరింతగా నెలకొన్న ఉద్రిక్త వాతావరణం
- పోలీసులతో వాగ్వాదంలో కేటీఆర్ కు గాయాలు
- ప్రభుత్వ తీరుపై తీవ్రంగా మండిపడ్డ బీఆర్ఎస్
- పోలీసుల తీరుపై తీవ్ర స్థాయిలో కేటీఆర్ ఆగ్రహం
- తోపులాటలో గాయపడ్డ మహిళా ఎమ్మెల్యేలు
- రాష్ట్రవ్యాప్తంగా నిరసనలకు బీఆర్ఎస్ పిలుపు

-2లో

అసెంబ్లీ వద్ద రచ్చ..

తెలంగాణ అసెంబ్లీ సమావేశాల తొలిరోజే పొలిటిక్స్ ఫుల్ హీట్ ఎక్కినయ్. కాంగ్రెస్ సర్కార్ 1000 రోజుల పాలనను టార్గెట్ చేస్తూ బీఆర్ఎస్ నేతలు నల్ల టీషర్టులతో అసెంబ్లీ ముట్టడికి బిగడంతో అసెంబ్లీ పరిసరాల్లో టెన్షన్ వాతావరణం నెలకొంది. "కాంగ్రెస్ ఫెయిల్డ్.. 1000 డేస్ ఫెయిల్యూర్" అంటూ నినాదాలతో గులాబీ నేతలు హంగామా చేశారు. కేటీఆర్, హరీశ్‌రావు సహా పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

సీఎం రేవంత్ సారీ చెప్పాలి

రేవంత్ ప్రభుత్వంపై హరీశ్ రావు ఫైర్

టీషర్టులతో మీరు పార్లమెంట్?కు వెళ్తారు మేము టీషర్టులతో అసెంబ్లీకి రాకూడదా? పోలీసుల అభ్యంతరంపై హరీశ్‌రావు ఇది ముమ్మాటికీ దుశ్శాసన సభ.. మహిళా నేతల జుట్టు పట్టుకుని ఈడ్చేస్తారా? శాంతియుతంగా నిరసనపై ఉక్కుపాదమా! ఈ దాడి వెనుక రేవంత్ రెడ్డి కుట్ర ఉంది బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

అసెంబ్లీకి వెళ్లే ఎమ్మెల్యేలను అడ్డుకోవద్దు

తెలంగాణ రాష్ట్ర హైకోర్టు పోలీసులకు ఆదేశం

ఉల్లంఘనపై స్పీకర్ చర్యలు తీసుకుంటారు

రాష్ట్ర హోం శాఖకు హైకోర్టు నోటీసులు జారీ

హైదరాబాద్: తెలంగాణ శాసనసభకు వెళ్లే ఎమ్మెల్యేలను అడ్డుకోవద్దని రాష్ట్ర పోలీసులను హైకోర్టు సోమవారం ఆదేశించింది. శాసనసభ్యులు ఏవైనా నిబంధనలు ఉల్లంఘిస్తే ఆ వ్యవహారాన్ని స్పీకర్ చూసుకుంటారని, పోలీసులు వారిపై ఎలాంటి చర్యలు తీసుకోరాదని న్యాయస్థానం స్పష్టం చేసింది. అసెంబ్లీ సమీపంలో సోమవారం ఉదయం చోటుచేసుకున్న పరిణామాలను పరిగణనలోకి తీసుకున్న ఉన్నత న్యాయస్థానం, ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉదంతంపై రాష్ట్ర హోం శాఖకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. విచారణలో భాగంగా, మహిళా ఎమ్మెల్యేలపై దాడికి పాల్పడ్డారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న పోలీసు అధికారులను గుర్తించాలని ఆదేశించింది. ఈ ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. ఈ మొత్తం వ్యవహారంపై సమగ్ర నివేదికను సమర్పించాలని డీజీపీని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది. ఉదయం అసెంబ్లీ వద్ద జరిగిన పరిణామాల నేపథ్యంలో హైకోర్టు ఆదేశాలు అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

హక్కుల కోసం ప్రశ్నిస్తే తప్పుడు కేసులా?

మహిళా ఎమ్మెల్యేలు అని చూడకుండా దారుణం

జుట్టు పట్టుకుని ఈడ్చుకెళ్లారు: సబిత

-2లో

నిషేధిత భూములు

22ఏ జాబితాపై సభలో రగడ

-2లో

- ప్రారంభమైన తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు
- ప్లకార్డులు ప్రదర్శిస్తూ సభలో బీజేపీ నినాదాలు
- 22ఏ అంశంపై చర్చకు పూర్తిగా సిద్ధంగా ఉన్నాం
- సభ సజావుగా సాగేందుకు సహకరించాలి
- 22ఏ జాబితాపై మంత్రి శ్రీధర్ బాబు వివరణ
- వచ్చే బోనాల నాటికి ఇందిరమ్మ ఇళ్లు పూర్తి
- అసెంబ్లీలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

-2లో

22ఏ పేరుతో సాగుతున్న భూదందా

భూదందా వెనుక పొంగులేటి ఉన్నారు

వేల కోట్లు కొల్లగొడుతున్న పొంగులేటి

సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి

గన్‌పార్క్ వద్ద బీజేపీ తీవ్ర నిరసన

22ఏ నిషిద్ధ భూముల జాబితా పేరుతో పేద, మధ్యతరగతి ప్రజల న్యాయమైన భూములను నిలిపివేసి వారిని తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. తక్షణమే ఆ భూములకు రక్షణ కల్పించి రిజిస్ట్రేషన్లు పునరుద్ధరించాలని కోరారు. 22ఏ భూకుంభకోణంపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపించాలని, అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న మంత్రి పొంగులేటిని బర్తరఫ్ చేయడంతో పాటు ఆయన రాజీనామాను ఆమోదించాలని పట్టుబట్టారు.

-2లో

కోటి ఓట్ల తొలగింపునకు కుట్ర

బీజేపీ వ్యతిరేక ఓట్లపై ప్రత్యేక నిఘా

కొడంగల్‌లో 81 వేల ఓట్లు గల్లంతు

పేదలు, గిరిజనుల ఓట్లపైనా కుట్ర

దీనిపై లౌకిక శక్తులు ఏకం కావాలి

సర్ పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

వ్యతిరేక ఓటర్లను గుర్తించేందుకు బీజేపీ ప్రత్యేక ఏజెన్సీలను ఏర్పాటు చేసిందని విమర్శించారు. 2009 నుంచి ఓటింగ్ సరళిని పరిశీలించి బీజేపీకి వ్యతిరేకంగా ఉన్నవారి ఓట్లు తొలగిస్తున్నారని ఆరోపించారు. రవీంద్రభారతిలో నేడు రైతు నేత సారంపల్లి మల్లారెడ్డి సంస్మరణ సభ జరిగింది.

ముగిసిన బీఏసీ సమావేశాలు

ఈనెల 12 వరకు అసెంబ్లీ



హైదరాబాద్: శాసనసభ, మండలి సమావేశాల నిర్వహణపై జరిగిన బిజినెస్ అడ్వైజరీ కమిటీ (బీఏసీ) సమావేశాల్లో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ మేరకు ఉభయ సభలను ఈనెల 12 వరకు నిర్వహించాలని బీఏసీలో ప్రాథమికంగా నిర్ణయించారు. సమావేశాల పొడిగింపుపై అవసరమైతే మరోసారి సమీక్ష జరపాలని నిర్ణయించారు. స్పీకర్ గడ్డం ప్రసాద్?కుమార్ అధ్యక్షతన ఇవాళ జరిగిన శాసనసభ బీఏసీ సమావేశంలో ప్రధానంగా ప్రజా సమస్యలపై చర్చించేందుకు అజెండా రూపొందించారు. ఈ భేటీకి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, శాసనసభా వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు, ఆది శ్రీనివాస్, బీర్ల ఐలయ్య, బీజేపీ శాసనసభా పక్షనేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, ఎంఐఎం ఎమ్మెల్యే బలాల హాజరయ్యారు. ఉదయం శాసనసభకు వెళ్తున్న తమపై పోలీసులు దౌర్జన్యం చేశారని నిరసిస్తూ బీఆర్ఎస్ ఈ సమావేశాన్ని బహిష్కరించింది.

అసెంబ్లీ బీఏసీ సమావేశంలో 22ఏ, ఫీజు రీఎంబర్స్‌మెంట్‌పై స్వల్పకాలిక చర్చలు జరిపేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇవాళ ఉదయం 22ఏ నిషేధిత భూముల జాబితాపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలని బీజేపీ నేతలు డిమాండ్ చేశారు. దీంతో పాటు మరో 22 కీలకమైన అంశాలపై చర్చ జరిపేందుకు కనీసం 15 రోజుల పాటు అసెంబ్లీలో సమావేశాలు నిర్వహించాలని బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఫీజు రీఎంబర్స్‌మెంట్‌తో పాటు మైనారిటీ అంశాలపైనా అసెంబ్లీలో చర్చలు జరపాలని ఎంఐఎం నేత బలాలా సైతం కోరారు. ఈ నేపథ్యంలో సభలో ఎన్నిరోజులైనా సమావేశాలు నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. కాగా బీఏసీ సమావేశాన్ని బహిష్కరించిన బీఆర్?ఎస్.. రాష్ట్రంలో ప్రజా సమస్యలు చాలా ఉన్నాయని, అసెంబ్లీని కనీసం 20 నుంచి 30 రోజుల పాటు నడపాలని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్? డిమాండ్ చేశారు. మరోవైపు శాసనమండలి సమావేశాలను వారం రోజులపాటు నిర్వహించాలని బీఏసీలో నిర్ణయించినట్లు మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్?రెడ్డి తెలిపారు. సభ్యుల కోరిక మేరకు అవసరమైతే మరిన్ని రోజులు పొడగిస్తామని ఆయన పేర్కొన్నారు.

ఇది శాసనసభ కాదు.. కౌరవసభ..

హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీ సమావేశాల ప్రారంభానికి ముందు అసెంబ్లీ ముందు ఉద్రిక్తత చోటు చేసుకుంది. కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలన, హామీల అమలుపై నిరసనగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నల్ల టీషర్టులు ధరించి అసెంబ్లీకి రావడం అసలు ఘర్షణకు కారణం అయింది. నినాదాలు, ప్లకార్డులతో వచ్చిన బీఆర్ఎస్ సభ్యులను పోలీసులు అడ్డుకోవడంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం, తోపులాట చోటుచేసుకుంది. ఈ క్రమంలో బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అసెంబ్లీలోకి నల్ల టీషర్టులతో వెళ్లేందుకు అనుమతి లేదని పోలీసులు చెప్పడంతో హరీశ్‌రావు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. పోలీసుల తీరుకు నిరసనగా హరీశ్‌రావు బ్లాక్ టీషర్ట్ విప్పి బనియన్‌తో అసెంబ్లీలోకి వెళ్లేందుకు ప్రయత్నం చేశారు. ఎమ్మెల్యే అనిల్ జాదవ్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేక్ సహా పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కూడా ఇదే విధంగా టీషర్టులు విప్పి నిరసన తెలిపారు. దీంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. అసెంబ్లీ మెయిన్ గేటు వద్ద హరీశ్‌రావును అరెస్ట్ చేయడంతో కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ క్రమంలోనే నల్ల టీషర్ట్ ధరించి అసెంబ్లీకి రావడంపై పోలీసులు అభ్యంతరం చెప్పడాన్ని హరీశ్‌రావు ప్రశ్నించారు. రాహుల్ గాంధీ టీషర్ట్ ధరించి పార్లమెంట్‌కు వెళ్తే తప్పు లేనప్పుడు.. తాము నల్ల టీషర్టులు వేసుకుని నిరసన తెలపడం ఎందుకు తప్పని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వం తమ నిరసనను అడ్డుకుంటోందని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు.

ఇక.. బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్.. పోలీసుల తీరుపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. పోలీసులు డ్యూటీ చేయండి, కానీ అతి చేయకండి అంటూ వ్యాఖ్యలు చేశారు. 2 ఏళ్లలో తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని.. వార్నింగ్ ఇచ్చారు. పోలీసులతో వాగ్వాదంలో తనకు అయిన గాయాలను.. మీడియాకు కేటీఆర్ చూపించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వ తీరుపై తీవ్రంగా మండిపడ్డారు. మరోవైపు.. అసెంబ్లీ మెయిన్ గేటు వద్ద చోటుచేసుకున్న పరిణామాలపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు తమతో అమానుషంగా ప్రవర్తించారని ఆరోపించారు. తన చీర పట్టుకుని లాగేశారని.. బూటు కాళ్లతో తొక్కారని ఆమె కన్నీళ్లు పెట్టుకున్నారు. మహిళా ఎమ్మెల్యేల పట్ల కూడా పోలీసులు తీరును మార్చుకోవాలని ఆమె మండిపడ్డారు. మరోవైపు మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి అసెంబ్లీ మెయిన్ గేటు వద్ద అస్వస్థతకు గురై కిందపడిపోయారు. కొద్దిసేపు ఆయన స్పృహ కోల్పోయినట్లు బీఆర్ఎస్ నేతలు తెలిపారు. దీంతో అక్కడ ఉన్న పార్టీ నేతలు, కార్యకర్తల్లో ఆందోళన నెలకొంది. ఆయన తన కాలికి అయిన గాయాన్ని కూడా మీడియాకు చూపించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తవుతున్న నేపథ్యంలో ఇచ్చిన హామీల అమలు తీరును ప్రశ్నించేందుకు నల్ల దుస్తులతో అసెంబ్లీకి వచ్చినట్లు బీఆర్ఎస్ సభ్యులు తెలిపారు. ఇటీవల రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశమైన 22ఏ భూముల అంశాన్ని కూడా సభలో ప్రధానంగా ప్రస్తావించేందుకు ఆ పార్టీ సిద్ధమైంది.

మరోవైపు అసెంబ్లీ వద్దకు వచ్చిన బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలతో పోలీసులు, సెక్యూరిటీ సిబ్బంది అనుచితంగా ప్రవర్తించారని హరీష్ రావు ఆరోపించారు. సునీతా లక్ష్మారెడ్డి చీర లాగి దారుణంగా ప్రవర్తించారని అన్నారు. మంత్రిగా సేవలు అందించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని సైతం జుట్టు పట్టి లాగడం మహిళల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని తెలుపుతుందని ఎద్దేవా చేశారు. అక్కాచెల్లెమ్మలతో ఇంత దుర్మార్గంగా ప్రవర్తించడాన్ని నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనకు పిలుపునిచ్చినట్లు హరీష్ రావు తెలిపారు. మేం సభలో లేని సమయంలో ప్రధాన ప్రతిపక్షం లేకుండా వివాదాస్పద 22 ఏ నిషేధిత భూముల అంశంపై చర్చ జరపడం సరికాదన్నారు. తాము చేసేది తప్పు కాదంటే, ఎలాంటి అవినీతి, అక్రమాలు జరగలేదని భావిస్తే బీఆర్ఎస్ సభ్యులు సభకు వచ్చినప్పుడు చర్చ జరగపాలని హరీష్ రావు ప్రభుత్వానికి సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై ప్రశ్నిస్తామన్న భయంతో మేం లేని సమయం చూసి సభలో చర్చిస్తున్నారు. ప్రజల పట్ల చిత్తశుద్ధి ఉంటే కనుక మేం సభకు వచ్చినప్పుడు కీలకమైన నిషేధిత భూముల అంశంపై చర్చ జరగాలని ప్రభుత్వానికి హరీష్ రావు సూచించారు. పోలీసుల తోపులాటలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేతికి, నుదిటికి గాయాలైనట్లు తెలుస్తోంది. మాజీ మంత్రులు హరీష్ రావు, జగదీశ్ రెడ్డి కిందపడిపోయారు. తమను పోలీసులు అడ్డుకోవడంతో అసెంబ్లీ గేటు వద్ద హరీష్ రావు తన చొక్కా విప్పేశారు. నల్ల టీషర్టుతో లోపలికి అనుమతించకపోవడంతో హరీష్ రావు బనియన్‌తో నిరసన తెలుపగా, ఆయనతో పాటు వేముల ప్రశాంత్ రెడ్డి, కల్వకుంట్ల సంజయ్ సహా పలువురు నేతలను పోలీసులు

అరెస్ట్ చేసి తెలంగాణ భవన్‌కు తరలించారు. అసెంబ్లీలోకి వెళ్లకుండా పోలీసులు తమపై అమానుషంగా ప్రవర్తించారని పార్టీ నేతలు ఆరోపించారు. మరోవైపు, మహిళా ప్రజాప్రతినిధుల పట్ల పోలీసులు అత్యంత దుర్మార్గంగా ప్రవర్తించారని బీఆర్ఎస్ నేతలు మండిపడ్డారు. అసెంబ్లీకి వెళ్తున్న సమయంలో ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి చీరను పోలీసులు లాగడంతో ఆమె కన్నీళ్లు పెట్టుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. అలాగే మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డిని జుట్టు పట్టుకుని ఈడ్చుకెళ్లడం మహిళల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న గౌరవం ఇదేనా అని పోలీసుల తీరుపై తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. సోమవారం అసెంబ్లీ సమావేశాల ప్రారంభం సందర్భంగా అసెంబ్లీ గేటు వద్ద పోలీసుల అక్రమ అరెస్టులు, దాడుల ఘటనలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పార్టీ నిర్ణయించింది.

మహిళా నేతల జుట్టు పట్టుకుని ఈడ్చేస్తారా?

హైదరాబాద్: తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడిన హరీశ్‌రావు, ప్రస్తుత శాసనసభ ప్రజాస్వామ్యబద్ధంగా నడవడం లేదని, అది కౌరవ సభను తలపిస్తోందని మండిపడ్డారు. తెలంగాణ అసెంబ్లీ చరిత్రలోనే ఈరోజు అత్యంత నల్లని రోజుగా మిగిలిపోతుందని, ప్రజా సమస్యలను లేవనెత్తుతున్న ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం పోలీసులను దుర్మార్గంగా ప్రయోగిస్తోందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

తెలంగాణ అసెంబ్లీ ప్రధాన గేటు వద్ద బీఆర్ఎస్ సభ్యులు, పోలీసుల మధ్య వాగ్వాదంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. నినాదాలతో కూడిన టీషర్టులతో రావొద్దని బీఆర్ఎస్ సభ్యులను పోలీసులు అడ్డుకున్నారు. పోలీసుల అభ్యంతరంతో మాజీ మంత్రి హరీశ్‌రావు, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు టీ షర్టులు విప్పేశారు. బలియన్లపై ఉన్న హరీశ్‌రావు, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం అసెంబ్లీ ప్రధాన ద్వారం వద్ద కేటీఆర్, హరీశ్‌రావును పోలీసులు అరెస్టు చేశారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. పోలీసుల తీరుపై సునీతా లక్ష్మారెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. పోలీసులు తన పట్ల అమానుషంగా వ్యవహరిస్తున్నారని ఆమె కంటతడి పెట్టుకున్నారు. పోలీసుల వైఖరిని కేటీఆర్, హరీశ్‌రావు, బీఆర్ఎస్ నేతలు తప్పుపట్టారు. ఈ సందర్భంగా హరీశ్?రావు మాట్లాడారు. రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ టీషర్టులు వేసుకుని పార్లమెంట్‌కు వెళ్లారని, తాము అలా అసెంబ్లీకి రాకూడదా అని ప్రశ్నించారు. నల్ల టీషర్టుపై హామీలు అమలు చేయాలని మాత్రమే ఉందని తెలిపారు. నిరసన తెలిపే హక్కు తమకు ఉందన్న ఆయన, తమ ఎమ్మెల్యేలపై పోలీసులు దురుసుగా ప్రవర్తించారని ఆరోపించారు. బీఆర్ఎస్ సభ్యులు అసెంబ్లీకి రాకూడదనే ఇలాంటివి చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్ సభ్యులు అసెంబ్లీకి వస్తే ప్రశ్నిస్తారనే అడ్డుకుంటున్నారని, ప్రధాన ప్రతిపక్షం లేకుండానే చర్చ జరపాలని చూస్తున్నారని మండిపడ్డారు. ఇదిలా ఉండగా, బీఆర్?ఎస్? నేతల ఆరోపణలపై ఖైరతాబాద్? డీసీపీ శిల్పవల్లి స్పందించారు. నల్ల టీషర్టులతో అసెంబ్లీకి రావడం నేరం

దాలున్నాయని తెలిపారు. టీషర్ట్‌లపై ఉన్న పదాల కారణంగానే అసెంబ్లీ లోపలికి అనుమతించలేదని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో పోలీసులు అసభ్యంగా ప్రవర్తించలేదన్న డీసీపీ, పోలీసుల తీరుపై బీఆర్ఎస్ ఆరోపణలను పరిశీలిస్తామన్నారు. స్పీకర్ సూచనల మేరకే పోలీసులు వ్యవహరించారన్న శిల్పవల్లి, అసెంబ్లీ గేటు దగ్గర జరిగిన ఘటన వీడియోలను పరిశీలిస్తామన్నారు.

కోటి ఓట్ల తొలగింపునకు కుట్ర

హైదరాబాద్: తెలంగాణలో కోటి ఓట్లను తొలగించే కుట్ర జరుగుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఓటర్ల జాబితా సవరణ (సర్) ప్రక్రియపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వ్యతిరేక ఓటర్లను గుర్తించేందుకు బీజేపీ ప్రత్యేక ఏజెన్సీలను ఏర్పాటు చేసిందని విమర్శించారు. 2009 నుంచి ఓటింగ్ సరళిని పరిశీలించి బీజేపీకి వ్యతిరేకంగా ఉన్నవారి ఓట్లు తొలగిస్తున్నారని ఆరోపించారు. రవీంద్రభారతిలో నేడు రైతు నేత సారంపల్లి మల్లారెడ్డి సంస్మరణ సభ జరిగింది. ఈ కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. నరేంద్ర మోదీ విధానాలకు వ్యతిరేకంగా వ్యవస్థ మొత్తం సిద్ధమవుతోందని అన్నారు. అందుకే ఎస్ఐఆర్ పేరుతో కొత్త కుట్రలకు తెరలేపారని ఆరోపించారు. తెలంగాణలో కోటి ఓట్లు తొలగిస్తున్నా బీఆర్ఎస్ స్పందించడం లేదని మండిపడ్డారు. తన నియోజకవర్గం కొడంగల్‌లో వలస వెళ్లిన వేలాది మంది పేదల ఓట్లను తొలగిస్తున్నారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. కొడంగల్‌లో 81 వేల ఓట్లను అనామలీస్ జాబితాలో చేర్చారని తెలిపారు. ప్రస్తుత ఓట్లతోనే 2029లో మోదీ ఓటమికి పునాది పడుతుందని అన్నారు. బీజేపీ వ్యతిరేక ఓట్లు అంటే మైనార్టీలవే అనుకోవద్దని సీఎం చెప్పారు. పేదలు, గిరిజనుల ఓట్లను తొలగించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. జాతీయ స్థాయిలో లౌకిక శక్తులు ఏకమై మోదీకి వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. రైతుల కోసం జీవితాన్ని అంకితం చేసిన సారంపల్లి మల్లారెడ్డి మరణం రైతాంగానికి తీరని లోటని సీఎం అన్నారు. రైతు సమస్యలపై అవగాహన ఉన్న నాయకత్వం క్రమంగా తగ్గుతోందని పేర్కొన్నారు. కౌలు రైతులు, గిట్టుబాటు ధరలు సహా అనేక రైతు సమస్యలపై సారంపల్లికి అపారమైన అవగాహన ఉందని కొనియాడారు. కమ్యూనిస్టు ఉద్యమాల పోరాటాల వల్లే కాంగ్రెస్ పలు చట్టాలు తీసుకొచ్చిందని రేవంత్ రెడ్డి అన్నారు. కార్మికులు, పేదల సమస్యలపై కమ్యూనిస్టులు చేసిన పోరాటాలు తమ ప్రభుత్వ ఏర్పాటుకు ప్రత్యక్షంగా, పరోక్షంగా దోహదపడ్డాయని చెప్పారు. తెలంగాణలో సర్? ప్రక్రియ మొదలవ్వకముందు ప్రధాన ప్రతిపక్షం మాట్లాడింది. కోటి ఓట్లు తొలగించిన తర్వాత సర్?కు వ్యతిరేకంగా వారు ఒక్కమాట కూడా మాట్లాడటం లేదు. బీజేపీ కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నప్పుడు ప్రధాన ప్రతిపక్షం ఆ అంశాన్ని లేవనెత్తడం లేదు. 2029లో జరగబోవు ఎన్నికల్లో నరేంద్రమోదీ ఓటమికి ఈ ఓట్లతోనే పునాది పడుతుంది. ఈ ఓట్లు తొలగిస్తే మోదీకి వెయ్యేనుగుల బలం చేకూరుతుంది. ఎన్నికలు ఎప్పుడో ఉన్నాయి అప్పుడు చూద్దామనుకోవద్దు. గెలుపోటములను నిర్ణయించేది ఎస్?ఐఆర్ అని అన్నారు. వ్యవసాయం గురించి సాధికారంగా మాట్లాడగలిగిన వ్యక్తి సారంపల్లి మల్లారెడ్డి అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. భూమిలోని సారం నుంచి మొదలుపెట్టి నీరు, విత్తనం, పెట్టుబడి, పంట, గిట్టుబాటు ధర.. అన్ని అంశాలు కూలంకషంగా చెప్పేవారని గుర్తుచేశారు. వ్యవసాయం గురించి అవగాహన కోసం సారంపల్లి మల్లారెడ్డి రాసిన పుస్తకాలు చదివానని తెలిపారు. సారంపల్లి మల్లారెడ్డిని తక్కువసార్లే కలిసినప్పటికీ, ఆయన అంటే అపారమైన గౌరవం ఉందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కమ్యూనిస్టుల పోరాటాలు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు ఉపయోగపడ్డాయని చెప్పారు.దున్నేవాడితే భూమి అంటూ ఎన్నో రైతు సమస్యలపై కమ్యూనిస్టులు పోరాడారని రేవంత్ రెడ్డి కొనియాడారు. కమ్యూనిస్టులు అంటే తనకు పరోక్షంగా చాలా అభిమానమని వివరించారు. అసైన్డ్?, పోడు పట్టాలు దక్కాయంటే పోరాటం కమ్యూనిస్టులది, పరిష్కారం కాంగ్రెస్?దని వివరించారు. వారి ఉద్యమాల ఫలితంగానే కాంగ్రెస్ అనేక చట్టాలు తెచ్చిందని గుర్తుచేశారు.

కంటతడి పెట్టుకున్న స్పీకర్ గడ్డం ప్రసాద్

స్పీకర్‌పై తాతా మధు అనుచిత వ్యాఖ్యలు..!

వ్యాఖ్యలతో అసెంబ్లీలో రాజకీయ దుమారం

మాజీ సీఎం కేసీఆర్ క్షమాపణ చెప్పాల్సిందే

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిమాండ్

హైదరాబాద్: బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ కాంగ్రెస్ తీవ్ర ఆరోపణలు చేస్తోంది. ఈ నేపథ్యంలో తెలంగాణలో రాజకీయ దుమారం నెలకొంది. మరోవైపు మంత్రి సీతక్క భావోద్వేగానికి గురికాగా, స్పీకర్ గడ్డం ప్రసాద్ కూడా సభలోనే కన్నీళ్లు పెట్టుకున్నారు. ఈ సందర్భంగా శాసనసభాపతిపై అనుచిత భాషలో వ్యాఖ్యలు చేయడాన్ని సీఎం రేవంత్ రెడ్డి తీవ్రంగా తప్పుబట్టారు. స్పీకర్ పదవిని అవమానించడం ఒక్క వ్యక్తిని కించపరచడం కాదని అది మొత్తం శాసనసభ గౌరవానికి, ప్రజాస్వామ్య వ్యవస్థకు జరిగిన అవమానమన్నారు. ఇది తెలంగాణ చరిత్రలోనే చీకటి రోజుగా సీఎం అభివర్ణించారు. ఈ వ్యవహారంపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బహిరంగంగా క్షమాపణ చెప్పాలని సీఎం రేవంత్ డిమాండ్ చేశారు. అనుచిత వ్యాఖ్యలు చేసిన సభ్యుడితో తక్షణమే రాజీనామా చేయించాలని, అవసరమైతే అతని పార్టీ సభ్యత్వాన్ని కూడా రద్దు చేయాల్సిందిగా కోరారు.

శాసనసభలో జరిగిన ఈ ఘటనపై సీఎం తీవ్ర భావోద్వేగంతో మాట్లాడారు. "స్పీకర్ స్థానం రాజ్యాంగబద్ధమైన అత్యున్నత స్థానం.. సీఎం నుంచి సాధారణ సభ్యుడి వరకు ప్రతి ఒక్కరూ ఆ పదవిని గౌరవించాల్సిందే..

స్పీకర్ మనసు గాయపడేలా, ఆయన కుటుంబాన్ని కించపరిచేలా మాట్లాడటం క్షమించరాని నేరం" అని వ్యాఖ్యానించారు. దళిత సామాజిక వర్గానికి చెందిన సభాపతిని అవమానించిన అంశాన్ని తాను దళిత ప్రజాప్రతినిధులందరికీ జరిగిన అవమానంగా భావిస్తున్నానన్నారు. బీఆర్ఎస్ దళిత వ్యతిరేక వైఖరిని అవలంబిస్తోందని ఆరోపించారు. తెలంగాణ ఏర్పడితే దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తామని చెప్పి మాట తప్పారని, మూడెకరాల భూమి హామీని అమలు చేయలేదని రేవంత్ విమర్శించారు. తొలి ప్రభుత్వంలోనే దళిత ఉపముఖ్యమంత్రిని బర్తరఫ్ చేశారని, నేరెళ్ల ఘటనలో దళితులపై దాడులు జరిగాయని ప్రస్తావించారు.ఇలాంటి

ఘటనలు రాజకీయాలకు అతీతంగా ఖండించాలని రేవంత్ రెడ్డి సూచించారు. ప్రభుత్వం సంయమనం పాటిస్తే బలహీనతగా భావించవద్దన్నారు. రాజ్యాంగ వ్యవస్థలను బెదిరింపులతో ప్రభావితం చేయాలనుకుంటే సహించబోమని స్పష్టం చేశారు. సభలో చర్చ అనంతరమే నిర్ణయాలు తీసుకుంటామన్నారు.ఘటనపై కఠిన సభా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ దుర్మార్గపు పోకడలను రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ముక్తకంఠంతో ఖండించాలని సీఎం రేవంత్ పిలుపునిచ్చారు. ఇలాంటివి కట్టడి చేయకపోతే సమాజం మనలను క్షమించరని, ఇలాంటి దుర్మార్గమైన తక్షణమే చర్యలు కట్టడి చేయాలన్నారు. ప్రతిపక్ష నేత పామ్ హౌస్‌లో ఉండి ప్రోత్సహిస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. స్పీకర్‌పై తాతా మధు వ్యాఖ్యలపై మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇద్దరు మండలి సభ్యులు బూతులు మాట్లాడారన్నారు. తాతా మధు, నవీన్ మీద చర్యలు తీసుకోవాలని.. వీధుల్లో కొట్లాడినట్లు.. అసెంబ్లీ ముందు ప్రవర్తించారంటూ మండిపడ్డారు. అసెంబ్లీకి రాకుండా ఫామ్‌హౌస్‌కే పరిమితం అయ్యారని.. కేసీఆర్ డైరెక్షన్‌లోనే ఈ వ్యవహారం జరిగిందని సీతక్క పేర్కొన్నారు. సభలో ప్రసంగిస్తూ మంత్రి సీతక్క భావోద్వేగానికి గురయ్యారు.. స్పీకర్ స్థానాన్ని అవమానించడం సరికాదన్నారు..

తెలంగాణలో 'సర్' గడువు మరోసారి పొడిగింపు

అక్టోబర్ 7 వరకు పొడిగిస్తూ ఈసి నిర్ణయం

నవంబర్ 9న తుది ఓటర్ల జాబితా విడుదల

న్యూఢిల్లీ: తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (సర్) కార్యక్రమం గడువును కేంద్ర ఎన్నికల సంఘం పొడిగించింది. జాబితాపై అభ్యంతరాలు, క్లెయిమ్‌లు దాఖలు చేసేందుకు అక్టోబర్ 7వ తేదీ వరకు అవకాశం కల్పించింది. ఈ మేరకు సవరించిన షెడ్యూల్‌ను ఈసీ విడుదల చేసింది. గతంలో పొడిగించిన షెడ్యూల్ ప్రకారం ఈ గడువు సెప్టెంబర్ 16తో ముగియాల్సి ఉంది. అయితే, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియకు మరింత సమయం కావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి కేంద్ర ఎన్నికల సంఘానికి వేర్వేరుగా లేఖలు రాశారు. వారి విజ్ఞప్తిని సానుకూలంగా పరిగణనలోకి తీసుకున్న ఎన్నికల సంఘం, గడువును మరోసారి పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. కొత్త షెడ్యూల్ ప్రకారం అక్టోబర్ 7 వరకు అభ్యంతరాలను స్వీకరించి, వాటిని పరిష్కరించిన అనంతరం నవంబర్ 9వ తేదీన తుది ఓటర్ల జాబితాను ప్రచురించనున్నారు. ఈసీ నిర్ణయంతో కొత్తగా ఓటరుగా నమోదు చేసుకోవాలనుకునే వారికి, అలాగే జాబితాలో తప్పులను సరిదిద్దుకోవాలనుకునే వారికి అదనపు సమయం లభించినట్లయింది.

22ఏ పేరుతో సాగుతున్న భూదందా

హైదరాబాద్: రాష్ట్రంలో సెక్షన్ 22ఏ నిషిద్ధ భూముల పేరుతో సాగుతున్న భారీ భూదందా వెనుక మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హస్తముందని, ఈ అక్రమాల ద్వారా ఆయన వేల కోట్ల రూపాయలు వెనకేస్తున్నారని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. శాసనసభ సమావేశాల ప్రారంభం సందర్భంగా గన్‌పార్క్‌లోని అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించిన అనంతరం, బీజేపీ ఎమ్మెల్యేలతో కలిసి కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా ప్లకార్డులతో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన మహేశ్వర్ రెడ్డి... రాష్ట్రంలో అసలు రూల్ ఆఫ్ లా అనేది అమలు కావడం లేదని, దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే ప్రజలకు జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. 22ఏ నిషిద్ధ భూముల జాబితా పేరుతో పేద, మధ్యతరగతి ప్రజల న్యాయమైన భూములను నిలిపివేసి వారిని తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. తక్షణమే ఆ భూములకు రక్షణ కల్పించి రిజిస్ట్రేషన్లు పునరుద్ధరించాలని కోరారు. 22ఏ భూకుంభకోణంపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపించాలని, అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న మంత్రి పొంగులేటిని బర్తరఫ్ చేయడంతో పాటు ఆయన రాజీనామాను ఆమోదించాలని పట్టుబట్టారు. రాబోయే శాసనసభ సమావేశాలను కనీసం 15 రోజుల పాటు నిర్వహించాలని అన్నారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ పెండింగ్ బకాయిలు, పోలీస్ నోటిఫికేషన్లు, ధరణి, భూభారతి అక్రమాలపై అసెంబ్లీ వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తా.

హక్కుల కోసం ప్రశ్నిస్తే తప్పుడు కేసులా?

హైదరాబాద్: అసెంబ్లీ గేటు వద్ద బీఆర్ఎస్ మహిళా ప్రజాప్రతినిధులపై పోలీసులు ప్రవర్తించిన తీరుపై అభ్యంతరకరమని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇది కేవలం తమకు జరిగిన పరాభవం కాదని, మొత్తం తెలంగాణ మహిళా సమాజానికి జరిగిన తీవ్ర అవమానమని నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ 1,000 రోజుల విఫల పాలనను నిరసిస్తూ నల్ల టీషర్టులతో అసెంబ్లీకి తరలివచ్చిన తమను పోలీసులు అమానుషంగా అడ్డుకున్నారని, మహిళా ఎమ్మెల్యేలని కూడా చూడకుండా జుట్టు పట్టుకుని ఈడ్చుకెళుతూ, చీరలు లాగుతూ విచక్షణారహితంగా ప్రవర్తించారని ఆరోపించారు. "సునీతా లక్ష్మారెడ్డి చీర పట్టుకుని పోలీసులు లాగుతుంటే, కేటీఆర్ సమయానికి వచ్చి అడ్డుకోకపోయి ఉంటే మమ్మల్ని అక్కడే పడేసి తొక్కేసేవారు.. కేటీఆర్ రావడంతోనే మేము ప్రాణాలతో బయటపడ్డాం'

' అని సబితా ఇంద్రారెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై శాంతియుతంగా

నిరసన తెలుపుతుంటే గొంతు నొక్కడం, బట్టలు లాగడం, దాడికి దిగడం ఏ రకమైన ప్రజాపాలన అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నిలదీశారు. మహిళలను కోటీశ్వరులను చేస్తామని గొప్పలు చెప్పుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం... నేడు ప్రజాప్రతినిధులైన మహిళలకే రక్షణ లేకుండా చేస్తోందని

దుయ్యబట్టారు. హక్కుల కోసం ప్రశ్నిస్తే తప్పుడు కేసులు బనాయిస్తూ, అక్రమ అరెస్టులతో గొంతు నొక్కాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రారంభమైన తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు

హైదరాబాద్:తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైన వెంటనే నిషేధిత భూములు 22ఏ జాబితా వ్యవహారంపై సభలో రగడ మొదలైంది. 22ఆ నిషేధిత భూముల నిబంధన కింద ప్రైవేట్ భూముల నమోదుపై సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపించాలని బీజేపీ ఎమ్మెల్యేలు ప్లకార్డులు ప్రదర్శిస్తూ సభలో నినాదాలు చేశారు. ఈ వివాదంపై తక్షణమే విచారణ కమిటీని వేయాలని బీజేపీ సభ్యులు ప్రభుత్వాన్ని పట్టుబట్టారు. ఈ ఆందోళనపై శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పందించారు. 22ఆ అంశంపై సభలో స్వల్పకాలిక చర్చ చేపట్టేందుకు తమ ప్రభుత్వం సంపూర్ణ సిద్ధంగా ఉందన్నారు. బిజినెస్ అడ్వైజరీ కమిటీ సమావేశంలో ఈ అంశానికి తొలి ప్రాధాన్యత ఇస్తామని, నిబంధనలకు అనుగుణంగా చర్చపై నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. రాజకీయ ప్రయోజనాల కోసం సభను అడ్డుకోవడం సరికాదని, సమావేశాలు సజావుగా సాగేందుకు సహకరించాలని బీజేపీ ఎమ్మెల్యేలకు ఆయన విజ్ఞప్తి చేశారు. అయితే స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రి శ్రీధర్ బాబు సర్దిచెప్పినప్పటికీ బీజేపీ ఎమ్మెల్యేలు వెనక్కి తగ్గకుండా పోడియం వద్ద కాసేపు నినాదాలు చేశారు. విచారణకు నిర్ణయం తీసుకుంటున్నట్లు ప్రకటన చేసేవరకు వెనక్కి తగ్గేదే లేదని స్పష్టం చేయడంతో సభలో తీవ్ర గందరగోళం నెలకొంది. దాంతో తెలంగాణ అసెంబ్లీ 15 నిమిషాల పాటు వాయిదా వేశారు. ఆ తరువాత సభ ప్రారంభం కాగా, బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కయ్యాయని బయట వాళ్లు, లోపల వీళ్లు ఆందోళనకు దిగుతున్నారంటూ కాంగ్రెస్ సభ్యులు వ్యాఖ్యానించారు. సభలో ప్రజా సమస్యల పరిష్కారానికి, అర్థవంతమైన చర్చలకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నప్పటికీ బీఆర్ఎస్, బీజేపీ కుమ్మక్కై సభా సమయాన్ని వృధా చేస్తున్నాయని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఎస్సీల అభివృద్ధితో పాటు ఫీజు రీయింబర్స్మెంట్, క్రీడల అభివృద్ధి వంటి కీలక అంశాలపై ప్రభుత్వం చర్చకు సిద్ధంగా ఉన్న

ప్రతి రైతు కుటుంబానికి స్థిరమైన ఆదాయం కల్పించాలి

జిల్లా కలెక్టర్ ప్రియాంక

నారాయణపేట టౌన్, సెప్టెంబర్ 07, మన సాక్షి :

గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి రైతు కుటుంబానికి ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూరేలా, స్థిరమైన ఆదాయ వనరులను కల్పించే విధంగా సమగ్ర ప్రణాళికలను రూపొందించాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో డ్రాట్ మిటిగేషన్ (కరువు నివారణ) పై జిల్లా కలెక్టర్ ప్రియాంక అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో డ్రాట్ మిటిగేషన్ కార్యక్రమంలో భాగంగా నారాయణ పేట జిల్లాలోని ఉట్కూర్ మండలాన్ని ఎంపిక చేయగా దానిని అమలు చేసే బాధ్యతను వాసన్ సంస్థ చేపట్టగా సోమవారం కలెక్టర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వాసన్ సంస్థ ప్రతినిధులు డీ పీ ఆర్ ను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్ కు వివరించారు.

అనంతరం జిల్లా కలెక్టర్ ప్రియాంక మాట్లాడుతూ గ్రామీణ కుటుంబాల అవసరాలు, స్థానిక వనరులు, రైతుల సామర్థ్యాలను పరిగణనలోకి తీసుకుని ఒకే సమగ్ర ప్రణాళిక కింద వివిధ కార్యక్రమాలను అనుసంధానం చేయాలని సూచించారు. అందుబాటులో ఉన్న నిధులను చిన్నచిన్న కార్యక్రమాలుగా విభజించడం కంటే, ఎక్కువ మంది రైతు కుటుంబాలకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూరే ఒక ప్రధాన ప్రణాళికను రూపొందించి అమలు చేయాలని తెలిపారు.ఒక్కో చోట ఒక యూనిట్ ఏర్పాటు చేసి వదిలేయకుండా, ఉత్పత్తి నుంచి మార్కెటింగ్ వరకు పూర్తి విలువ గొలుసు అభివృద్ధి చేయాలని కలెక్టర్ సూచించారు. ఉత్పత్తికి అవసరమైన ముడి సరుకులు, ఇన్‌పుట్స్, ఉత్పత్తి, సేకరణ, ప్రాసెసింగ్, నిల్వ, మార్కెటింగ్ వంటి అన్ని అంశాలను సమన్వయం చేయాలని తెలిపారు. గ్రామ పంచాయతీని కేవలం సహజ వనరుల నిర్వహణ కార్యక్రమాలకు మాత్రమే పరిమితం చేయకుండా, ప్రతి కుటుంబం యొక్క ఆదాయం, ఆహార భద్రత, వ్యవసాయం,పశుసంపద,ఎంటర్‌ప్రైజెస్, ఉపాధి అవకాశాలను అనుసంధానం చేసే వేదికగా అభివృద్ధి చేయాలని కలెక్టర్ సూచించారు.“ఒక గ్రామం--ఒక సమగ్ర ప్రణాళిక--ప్రతి కుటుంబానికి ప్రయోజనం--స్థిరమైన ఆదాయం” అనే లక్ష్యంతో కార్యాచరణ ప్రణాళికలను రూపొందించి, వాటిని సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక సూచించారు.

ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి/ కార్యక్రమ నోడల్ అధికారి సక్రియా నాయక్, ఉద్యాన శాఖ అధికారి సాయిబాబా, జిల్లా మత్స్యశాఖ అధికారి రెహమాన్, వాసన్ సంస్థ ప్రతినిధులు అనిల్ ఉప్పల పాటి, బక్కారెడ్డి, లక్ష్మణ్, మండల వ్యవసాయ శాఖ అధికారి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఎన్.జి కళాశాల అధ్యాపకులకు రాష్ట్ర స్థాయి అవార్డులు

నల్లగొండ,సెప్టెంబర్ 07, మన సాక్షి:

నాగార్జున ప్రభుత్వ కళాశాలకు మరో అరుదైన ఘనత దక్కింది. విద్యారంగంలో అంకితభావంతో సేవలు అందిస్తున్న ఆర్థికశాస్త్ర అధ్యాపకులు డా. డి. మునిస్వామి,సూక్ష్మ జీవ శాస్త్ర అధ్యాపకులు బత్తిని నాగరాజు లకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ‘ఉత్తమ అధ్యాపకులు’ పురస్కారానికి ఎంపికయ్యారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా ఈ పురస్కారాలను అందించారు. ఈ సందర్భంగా వారిద్దరినీ కళాశాల స్టాఫ్ క్లబ్ తరపున ఘనంగా సన్మానించారు. విద్యార్థుల సంక్షేమం, విద్యాబోధనలో నూతన పద్ధతుల అవలంబన, పరిశోధనలు,ఉత్తమ ఫలితాలను సాధించడంలో వారు చూపిన ప్రతిభను గుర్తించి ఈ ప్రతిష్టాత్మక అవార్డుతో సత్కరించారని కళాశాల ప్రిన్సిపాల్ డా. సముద్రాల ఉపేందర్ అన్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలు మాట్లాడుతూ, తమకు లభించిన ఈ గుర్తింపు కళాశాల ప్రోత్సాహం తోటి అధ్యాపకులు, విద్యార్థుల సహకారంతోనే సాధ్యమైందని తెలిపారు. ఈ పురస్కారం తమ బాధ్యతను మరింత పెంచిందని, భవిష్యత్తులోనూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం మరింత అంకితభావంతో పని చేస్తామని పేర్కొన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్, డా. పరంగి రవి కుమార్, డా. అంతటి శ్రీనివాసులు, స్టాఫ్ క్లబ్ కార్యదర్శి సుధాకర్, అధ్యాపక బృందం విద్యార్థులు ఈ ఇద్దరు ఉత్తమ అధ్యాపకులకు ఘనంగా అభినందనలు తెలిపారు.

70వ మండల స్థాయి క్రీడా పోటీలు

మండల విద్యాధికారి భూక్యా లక్ష్మణ్ నాయక్

వేములపల్లి, సెప్టెంబర్ 07, మన సాక్షి:

మండలంలోని రావులపెంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఇండియన్ క్రీడా పోటీలు ఈ నెల 9,10వ తేదీల్లో నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి భూక్యా లక్ష్మణ్ నాయక్ తెలియజేశారు. ఈ పోటీలలో వాలీబాల్,కబడ్డీ, ఖో-ఖో క్రీడల్లో మండల స్థాయి పోటీలు నిర్వహించనున్నారు. 9న బాలికల క్రీడా పోటీలు,10న బాలుర క్రీడా పోటీలు జరగనున్నట్లు పేర్కొన్నారు. మండల పరిధిలోని వివిధ పాఠశాలల నుండి విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొంటారని తెలిపారు.విద్యార్థులు క్రీడాస్ఫూర్తితో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించాలని కోరారు.

రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్‌గా గద్వాల విజయలక్ష్మి బాధ్యతలు

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 07, మన సాక్షి:

తెలంగాణ రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్‌గా మాజీ హైదరాబాద్ మేయర్, తెలంగాణ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ గద్వాల విజయలక్ష్మి సోమవారం ప్రగతి భవన్‌లో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆమెను పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ప్రమాణ స్వీకారం అనంతరం గద్వాల విజయలక్ష్మిని మేడ్చల్ జిల్లా మత్స్యకారుల కమిటీ వైస్ చైర్మన్, బాలానగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఆకుల నరేందర్ ముదిరాజ్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆకుల నరేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా బోర్డు వైస్ చైర్మన్‌గా విజయలక్ష్మికి కీలక బాధ్యతలు దక్కడం సంతోషకరమని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి, సమగ్ర ప్రణాళిక రూపకల్పనలో ఆమె తన అనుభవాన్ని ఉపయోగించి మరింత సమర్థవంతంగా పనిచేస్తారనే విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రజా సేవలో ఇప్పటికే మేయర్‌గా, మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా సేవలందించిన విజయలక్ష్మికి తాజాగా మరో కీలక బాధ్యత లభించడం పట్ల ముదిరాజ్ సంఘం నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

జాతీయ సదస్సు బ్రోచర్ ఆవిష్కరణ

నల్లగొండ, సెప్టెంబర్ 07, మన సాక్షి:

నాగార్జున ప్రభుత్వ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో తెలంగాణ సాహిత్య అకాడమి సౌజన్యంతో ఈ నెల 26న “ఆచార్య అనుమాండ్ల భూమయ్య సాహిత్య స్వర్ణోత్సవం (1976–2026)” ఒక రోజు జాతీయ సదస్సు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. సముద్రాల ఉపేందర్ తెలిపారు. ఈ మేరకు ఆయన సోమవారం ఇతర అధ్యాపకులతో కలిసి సదస్సు బ్రోచర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆచార్య అనుమాండ్ల భూమయ్య ఇప్పటికే 54 గ్రంథాలను రచించారని అన్నారు. పద్య కవిగా, గేయ కావ్య కర్తగా, విమర్శకునిగా ప్రఖ్యాతి గాంచిన భూమయ్య సాహిత్య పరిచయం నేటి తరానికి అందించాలనే లక్ష్యంతో ఈ సదస్సుకు రూకల్పన చేశామని తెలిపారు. ఈ సదస్సుకు దేశ వ్యాప్తంగా ఉన్న వివిధ విశ్వవిద్యాలయాల ఆచార్యులు, పరిశోధకులు, అధ్యాపకులు, భాషావేత్తలు, విమర్శకులు పాల్గొని వివిధ అంశాల మీద పత్ర సమర్పణ చేస్తారని అన్నారు. పరిశోధకులు, స్థానిక సాహితీ వేత్తలు సదస్సును విజయవంతం చేయాలని కోరారు.కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. పరంగి రవి కుమార్, డా. అంతటి శ్రీనివాసులు, తెలుగు శాఖ అధ్యక్షులు డా. వెల్దశీడి శ్రీధర్, పరీక్షల నియంత్రాధికారి డా. డి. మునిస్వామి, విద్యాత్మిక సమన్వయకర్త బి. నాగరాజు, అధ్యాపకులు డా. వాస భూపాల్, డా. టంగుటూరి సైదులు, ఎస్. ప్రభాకర్, దండి అంజయ్య, లింగస్వామి, వనజ, శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రామగుండంలో భవిత కేంద్రం

గోదావరిఖని,సెప్టెంబర్ 07,మన సాక్షి:

పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశాలతో రామగుండం పరిధిలో భవిత కేంద్రం ఏర్పాటు చేసినట్లు రామగుండం ఐసిడిఎస్ అధికారి అలేఖ్య పటేల్ ఒక ప్రకటనలో తెలిపారు. రామగుండంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ భవిత కేంద్రంలో 03 సంవత్సరాల వయసు నుండి 15 సంవత్సరాల వయసుగల బుద్ధిమాంద్యం కలిగిన దివ్యాంగ పిల్లల సమగ్ర అభివృద్ధి కొరకు ప్రత్యేక వసతులు,ఆటవస్తులతో పాటు వారికి అవసరమైన ప్రేరణ కల్పించుటకు స్పెషల్ బీఈడీ చేసిన ఇద్దరు ఇన్‌స్ట్రక్టర్లలతో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పిల్లలకు మధ్యాహ్న భోజన వసతి తో పాటు గోదావరిఖని నుండి రవాణా సౌకర్యం కూడా ఉచితంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రైతుల వ్యవసాయ పంటలకు నిరంతరంగా కరెంటు అందించాలి



శివంపేట,సెప్టెంబర్ 07,మన సాక్షి:

విద్యుత్ లేకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని వెంటనే నిరంతరంగా వ్యవసాయ పంటలకు కరెంటు సరఫరా చేయడానికి చర్యలు తీసుకోవాలని మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమ సింకు వినతి పత్రం అందజేశారు. తెలంగాణ రైతు రక్షణ సమితి మెదక్ జిల్లా అధ్యక్షులు అక్క మల్ల మైసయ్య యాదవ్ ఆధ్వర్యంలో కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులకు రైతు బీమా అమలు చేయాలి వ్యవసాయ పంటలకు కరెంటు నిరంతరంగా అందించాలి మండలాల వారీగా యాప్ ఉదయం కేటాయించాలంటూ జిల్లా కలెక్టర్కు వినతిపత్రం అందజేశారు రైతులకు పండించిన పంటలకు బోనస్ పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని మెదక్ జిల్లా కలెక్టర్కు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా రైతు రక్షణ సమితి నాయకులు ఏ వెంకటేశం మీరు ఎలా చంద్రశేఖర్ పరిచారాం పి మల్లేశం నాయకులు తదితరులు ఉన్నారు

కాంగ్రెస్ సర్కార్‌పై బీఆర్ఎస్ పోరుబాట

గొదవరిఖని, సెప్టెంబర్ 07,మన సాక్షి:

ఎన్నికల సమయంలో యువత, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ పార్టీ విద్యార్థి, యువజన విభాగాల ఆధ్వర్యంలో కాంగ్రెస్ వెయ్యి రోజుల దగా” పై పోరుబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చేపట్టిన ర్యాలీలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిపై మాజీ ఎంపీ, మాజీ ప్రభుత్వ విప్ బాల్క సుమన్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.వ్యాల్ల హరీష్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఉద్యోగాలు, ఉద్యోగ క్యాలెండర్, నిరుద్యోగ భృతి, ఫీజు రీయింబర్స్‌మెంట్, నిరుద్యోగులకు స్కూటీలు వంటి అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ.. అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు, యువత, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే కోరుకొంటి చందర్, కౌశిక హరి,మేకల సమ్మయ్య యాదవ్, బక్కి కిషన్, రమణ రెడ్డి, పోలాడి శ్రీనివాస్ రావు,రంగు దుర్గాప్రసాద్, చొప్పరి శ్రీనివాస్, రాజ్ కుమార్, విద్యార్థి విభాగ నాయకుడు సార్ల ఉదయ్, తోట సాయి రఘు, నిజాముద్దీన్, రౌతు గణేష్, యువజన విభాగ నాయకులు బూరుగు వంశీకృష్ణ, మేడం సతీష్, మామిడాల రాము, కొండా సురేష్, యుగంధర్, యువరాజ్ నేత, కంకల దేవేందర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలను ఖండించిన ఎమ్మెల్యే

ఆమనగల్లు,సెప్టెంబర్ 07, మన సాక్షి:

అసెంబ్లీ స్పీకర్ వంటి అత్యున్నత రాజ్యాంగ పదవిలో ఉన్న వ్యక్తిపై ఓ ఎమ్మెల్సీ బూతులు తిడుతూ అమర్యాదకరంగా మాట్లాడటాన్ని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి తీవ్రంగా ఖండించారు. రాజకీయ విభేదాలు ఉండవచ్చు విధానాలపై విమర్శలు చేయవచ్చు కానీ రాజ్యాంగ పదవిలో ఉన్న వ్యక్తిని వ్యక్తిగతంగా కించ పరిచేలా మాట్లాడటం ఏ విధంగానూ సమర్థనీయం కాదని అన్నారు. ప్రత్యేకించి దళిత సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి అత్యున్నత రాజ్యాంగ పదవిలో ఉన్నప్పటికీ ఆయనను అవమానించేలా మాట్లాడటం అత్యంత ఆందోళనకరమన్నారు. దళితులు ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదిగి అత్యున్నత పదవులు అలంకరించినప్పటికీ వారిపై వివక్ష చిన్నచూపు అవమానకర వ్యవహారశైలి ఇంకా కొనసాగడం దురదృష్టకరమన్నారు.స్వాతంత్ర్యం వచ్చి 80 ఏళ్లు అవుతున్నా ఇప్పటికీ దళితుల పట్ల ఇలాంటి మానసిక వివక్ష కొనసాగడం బాధాకరమని కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు.సదరు ఎమ్మెల్సీ పై శాసనసభ నియమావళి ప్రకారం చర్యలు తీసుకోవాలని స్పీకర్ ని ఎమ్మెల్యే కోరారు.

420 అడుగుల ‘బాకీ కార్డు’తో బీఆర్ఎస్ భారీ నిరసన

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 07, మన సాక్షి:

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు, ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం కేపీహెచ్‌బీ డివిజన్‌లో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సూచనల మేరకు కేపీహెచ్‌బీ డివిజన్ మాజీ కార్పొరేటర్ మందాడి శ్రీనివాసరావు, బాలాజీనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ పగడాల శిరీష బాబురావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు.కేపీహెచ్‌బీ టెంపుల్ బస్‌స్టాప్ నుంచి మూడో ఫేజ్‌లోని జయశంకర్ విగ్రహం వరకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా 420 అడుగుల పొడవైన ‘బాకీ కార్డు’ను ప్రదర్శిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం జయశంకర్ విగ్రహం వద్ద ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం కేపీహెచ్‌బీ డివిజన్‌లోని వసంత్‌నగర్ తదితర ప్రాంతాల్లో ప్రజల ఆస్తులను 22ఏ జాబితాలో చేర్చి యజమానులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు.ఈ నిరసన కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గ సమన్వయకర్త రెడ్డి సతీష్ అరోరా, డివిజన్ అధ్యక్షులు, కార్యదర్శులు కృష్ణారెడ్డి, ప్రభాకర్‌గౌడ్, వెంకటేష్, రాజేష్‌రాయ్, సీనియర్ నాయకులు శ్యామల రాజు, అడుసుమిల్లి వెంకటేశ్వర రావు, కే. పవన్‌కుమార్, హరినాథ్, సురేష్‌రెడ్డి, మధుసూదన్ రెడ్డి, శివారెడ్డి, కంచరపల్లి నాగరాజు, సుభాష్ గౌడ్,రమణ, రాంబాబు నాయుడు, కచిన్ టైలర్, వలవల నాయుడు, శ్రీనివాసరెడ్డి, తులసిరెడ్డి, పాతూరి గోపి, సాయి శ్రీనివాస్, రావెల్ షా, మోజేష్, దినేష్, రవిసింగ్ తదితరులు పాల్గొన్నారు.మహిళా నాయకులు అనిత శ్రీపాద, అరుణశెట్టి, లక్ష్మీరాజ్యం, ధనలక్ష్మి, హేమ, సుబ్బలక్ష్మి, లక్ష్మి, ఉష, లలిత, స్వప్న, సావిత్రి, ప్రేమలత తదితరులు పాల్గొని నిరసనకు మద్దతు తెలిపారు.

హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

కోటగిరి, సెప్టెంబర్ 07, మన సాక్షి:

ఎలక్షన్లు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చడంలో విఫలమైందని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ పోతంగల్ మండల కేంద్రంలోని నాయకులు కార్యకర్తలతో కలిసి ధర్నా, రాస్తా రోకో,నిరసన తెలిపారు. అనంతరం, చెక్ పోస్ట్ నుంచి పోతంగల్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. మండలాల్లోని కార్యకర్తలు బీఆర్ఎస్ లో చేరారు వారిని కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజు పూర్తయినా ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని అన్నారు. తప్పుడు హామీలతోని ప్రజలకు మభ్యపెడుతున్నారని, తెలిపారు.రాబోయేది బిఆర్ఎస్ పార్టీనే అన్ని తెలిపారు.ఈ కార్యక్రమంలో, రైతు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు అంజిరెడ్డి, బాన్సువాడ నియోజకవర్గ ఇన్చార్జ్ తోట ఆగన్న,మున్సిపల్ వైస్ చైర్మన్.జుబేర్, మాజీ జెడ్పిటిసి రత్నకుమార్, నాయకులు, మోరే శ్రీనన్న, అంజిరెడ్డి, నవీన్,రవికుమార్, హకీమ్,నాయకులు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

పిల్లలకు హద్దుల గురించి అవగాహన

నారాయణపేట టౌన్, సెప్టెంబర్ 07,మన సాక్షి :-

జిల్లా న్యాయ సేవ లీగల్ సర్వీసెస్ సంస్థ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి వింధ్య నాయక్ ఆదేశాల మేరకు పట్టణం లోని సత్యనారాయణ స్వామి దేవాలయం సమీపంలో ఉన్న తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ బాలుర విభాగంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కె. లక్ష్మిపతి గౌడ్ మాట్లాడుతూ మంచి స్పర్శ ఒక బిడ్డకు సురక్షితంగా, సౌకర్యవంతంగా, ప్రేమగా గౌరవంగా అనిపించేలా ఉంటుందన్నారు. తల్లిదండ్రులు కౌగిలించుకోవడం, తల్లిదండ్రులు సమక్షంలో డాక్టర్ చేసే వైద్య పరీక్ష, స్నేహితుడు ఇచ్చే హై-ఫైవ్, లేదా ఓదార్పుగా వీపుపై తట్టడం అని పేర్కొన్నారు.

పిల్లలకు అసౌకర్యం, భయం, గందరగోళం లేదా నొప్పి కలిగించే ఏ స్పర్శ అయినా , లేదా వైద్య కారణాలు కాకుండా వారి మర్మాంగాలను (స్విమ్‌సూట్‌తో కప్పబడిన ప్రదేశాలు) తాకడం. ఇందులో పిల్లలను తాకమని అడగడం లేదా తాకిన విషయాన్ని "రహస్యంగా" ఉంచమని చెప్పడం చెడు స్పర్శ అని అన్నారు. చిల్డ్రన్స్ డిపార్ట్మెంట్ అధికారి తిరుపతయ్య మాట్లాడుతూ బాల్య వివాహాలు 18 ఏళ్లలోపు పిల్లలతో జరిగే ఏదైనా అధికారిక వివాహం లేదా అనధికారిక కలయికను యునిసెఫ్ బాల్య వివాహంగా నిర్వచిస్తుంది అన్నారు.

ఒకవేళమీరు మోసపోతే వెంటనే జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930 కు డయల్ చేయాలని సూచించారు. మీకు ఎలాంటి అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే ప్రతి విద్యార్థితో ఉండవలసిన హెల్ప్‌లైన్ నంబర్లు: 1098 - చైల్డ్ హెల్ప్‌లైన్ (24ఇ7), 181 - మహిళా హెల్ప్‌లైన్, 15100 -ఉచిత న్యాయ సహాయం, 112 - అత్యవసర సేవ టోల్-ఫ్రీ నంబర్ లకు సమాచారం ఇవ్వాలని కోరారు. అదేవిదంగా మీ తల్లితండ్రులకు కచ్చితంగా తెలుపాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జూనియర్ అడ్వకేట్ క్రాంతి ప్రిన్సిపాల్ ఖాజా మహబూబ్, సిబ్బంది పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో శ్రావణ సోమవారం వేడుకలు

మహబూబ్నగర్ జిల్లా.సెప్టెంబర్ 07, మన సాక్షి:

నవాబుపేట మండల కేంద్రంలో జాంద్ర సంఘం ఆధ్వర్యంలో శ్రావణ మాస చివరి సోమవారం వేడుకలను సోమవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నీలకంఠ స్వామి దేవాలయంలో మహన్యాస రుద్రాభిషేకం నిర్వహించి,ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం స్వామివారికి పల్లకీ సేవ నిర్వహించారు.జాంద్ర సంఘం సభ్యులు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి పల్లకీతో గ్రామ ప్రధాన రహదారుల గుండా ఘనంగా ఊరేగింపు నిర్వహించారు.దీంతో గ్రామంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది.మహిళలు,యువకులు,చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్ధలు చాటుకున్నారు. ఈకార్యక్రమంలో సంఘం నాయకులు చిన్నయ్య,శివ కుమార్, చంద్రశేఖర్, పోశెట్టి, కృష్ణయ్య,పవన్‌కుమార్,నరసింహులు,కిరణ్,డబ్బా శ్రీనివాసులు, మహిళలు, యువకులు, చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గ్రామ అభివృద్ధి లక్ష్యం

మహబూబ్నగర్ జిల్లా.సెప్టెంబర్ 07,మన సాక్షి:

నవాబుపేట సొంత ఊరిపై మమకారం ఉంటే ఎక్కడ ఉన్నా గ్రామ అభివృద్ధికి చేయూత అందించవచ్చని నిరూపిస్తున్నారు.మండలంలోని కాకర్జాల గ్రామానికి చెందిన మహమ్మద్ ఖలీమ్ పటేల్.ప్రస్తుతం దుబాయిలో వ్యాపారం నిర్వహిస్తున్న ఆయన..స్వగ్రామంపై ఉన్న అభిమానంతో గ్రామ అభివృద్ధి, పేదల సంక్షేమం,యువత ప్రోత్సాహం కోసం తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్నారు.ఇప్పటికే దాదాపు రూ.10లక్షల వరకు గ్రామం కోసం ఖర్చు చేసిన ఖాలీమ్ పటేల్..ఇటీవల గ్రామంలో రూ.2లక్షల వ్యయంతో హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయించారు. దీంతో గ్రామంలో రాత్రి వేళల్లో వెలుగులు అందుబాటులోకి వచ్చాయి.అలాగే పేద కుటుంబాల్లో జరిగే అంత్యక్రియలకు రూ.5వేల ఆర్థిక సహాయం,పేద ఆడబిడ్డల పెళ్లిళ్లకు రూ.11వేల చొప్పున సహాయం అందిస్తూ మానవతా దృక్పథాన్ని చాటుతున్నారు. కాకర్జాల గ్రామ యువతను క్రీడల వైపు ప్రోత్సహించేందుకు గత కొన్ని సంవత్సరాలుగా క్రికెట్ పోటీలను నిర్వహిస్తూ వస్తున్నారు.యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి తమ లక్ష్యాలపై దృష్టి పెట్టాలని ఆయన సూచిస్తున్నారు.క్రీడలు యువతలో క్రమశిక్షణ, పట్టుదల, స్నేహభావాన్ని పెంపొందిస్తాయని ఆయన అభిప్రాయపడుతున్నారు. పుట్టిన ఊరిపై మమకారంతో దాదాపు రూ.10లక్షలు వెచ్చించి గ్రామ అభివృద్ధి,పేదల సంక్షేమానికి అండగా నిలుస్తున్న ఎన్ఆర్ఐ మహమ్మద్ ఖాలీమ్ పటేల్ సేవా స్ఫూర్తిని పలువురు అభినందిస్తున్నారు.

ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి స్థలం కేటాయించాలి

ఆమనగల్లు,సెప్టెంబర్ 07,మన సాక్షి:

ఆమనగల్లు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో మేడిగడ్డ తాండ లో ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి ప్రభుత్వ స్థలం కేటాయించాలని స్థానిక ఎంపీడీఓ జైరాం విజయ్ ని మేడిగడ్డ తాండ ఉప సర్పంచ్ విజయ్ రాథోడ్ కలిసి వినతి చేయడం జరిగింది. మేడిగడ్డ తాండలో మహిళా సంఘం భవనం అంగన్‌వాడీ భవనం వివిధ ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటుతో పాటు భవిష్యత్‌లో ప్రజలకు అవసరమైన సౌకర్యాల కల్పనకు ప్రస్తుతం తగిన స్థలం అందుబాటులో లేదని తెలిపారు. గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని మేడిగడ్డ తాండ శివారు పరిధిలో అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమిని గుర్తించి గ్రామ పంచాయతీకి కేటాయించాలని కోరారు. ముఖ్యంగా సర్వే నంబర్ 556లో 3.0300 గుంటల భూమి సర్వే నంబర్ 591లో 2.0100 గుంటల ప్రభుత్వ భూమిని గుర్తించి ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి కేటాయించా లని ప్రజా వాణిలో విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు దేవేందర్, సీతారాం,జయందర్, కవిత మణిపాల్, సితి భాస్కర్ పాల్గొన్నారు.

రైతుల సమస్యలను పరిష్కరించాలి

శివంపేట,సెప్టెంబర్ 07,మన సాక్షి:

కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల చిన్నచూపు చూస్తుందని జిల్లా గ్రంథాలయం మాజీ చైర్మన్ చంద్ర గౌడ్. శివంపేట మాజీ సర్పంచ్ పి రమేష్ గుప్తా. నాయకులు లకావత్ రాజేందర్ నాయక్ మర్రి మహేందర్ రెడ్డిలు మండల కేంద్రమైన శివంపేట ఎంపీపీ కార్యాలయంలో సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో వినతిపత్రం అందజేశారు ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మకు. ఎంఈఓ బుచ్చానాయక్ ఎంపీ ఓ తిరుపతిరెడ్డి. అధికారులకు వారు వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు గత ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు తులం బంగారం నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి రైతు భరోసా రైతు బంధు. పెన్షన్లను పెంచి వారిని ఆదుకోవాలని వారు రాష్ట్ర ప్రభుత్వం అని విజ్ఞప్తి చేశారు అనంతరం అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు ఎస్ నారాయణరావు నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు

ఎన్నికల హామీలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

హన్వాడ, సెప్టెంబర్ 07, మన సాక్షి:

కాంగ్రెస్ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలను తక్షణమే అమలు చేయాలని బిఆర్ఎస్ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు సోమవారం ప్రజావాణిలో హన్వాడ మండల తహసిల్దార్ కు బిఆర్ఎస్ మండల నాయకులు వినపత్రం అందజేసి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ శ్రేణులు మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన 420 హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ ఇంటెనికి కృష్ణయ్య గౌడ్, వైస్ చైర్మన్ శ్రీనివాసులు, మాజీ జెడ్పిటిసి నరేందర్, మాజీ సర్పంచ్ కామారం వెంకన్న, జంబులయ్య, బసిరెడ్డి, మాధవులు, అనంతరెడ్డి, యాదయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సర్ ప్రక్రియలో క్లెయిమ్‌లు, అభ్యంతరాలను 16లోగా సమర్పించాలి

నారాయణపేట టౌన్, సెప్టెంబర్ 07,మన సాక్షి :

సర్ కార్యక్రమంలో భాగంగా ప్రచురించిన డ్రాఫ్ట్ ఓటరు జాబితాపై క్లెయిమ్‌లు, అభ్యంతరాలను సెప్టెంబర్ 16 వరకు సమర్పించవచ్చని జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక తెలిపారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సర్ కార్యక్రమంపై అవగాహన సమావేశం నిర్వహించారు. సర్ ప్రక్రియలో చేపడుతున్న చర్యలు, డ్రాఫ్ట్ ఓటరు జాబితా, క్లెయిమ్‌లు, అభ్యంతరాలు, నోటీసులు, విచారణ తదితర అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డ్రాఫ్ట్ ఓటరు జాబితాపై వచ్చే క్లెయిమ్‌లు,అభ్యంతరాలన్నింటినీ నిబంధనల ప్రకారం పరిశీలించి పరిష్కరిస్తామని తెలిపారు. అర్హత కలిగిన ఏ ఓటరు పేరు కూడా జాబితాలో లేకుండా ఉండకూడదనే ఉద్దేశంతో సవరణ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. నో మ్యాపింగ్, అనామలీస్‌గా గుర్తించిన ఓటర్లకు నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేసినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు మొత్తం 1,46,000 నోటీసులు జనరేట్ చేయగా, అందులో 59,609 నోటీసులను సంబంధిత ఓటర్లకు అందజేసినట్లు వెల్లడించారు. నోటీసు జారీ చేసిన తేదీ నుంచి ఏడు రోజుల అనంతరం సంబంధిత ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి ఆధ్వర్యంలో విచారణ నిర్వహిస్తామని చెప్పారు. నోటీసులు అందుకున్న ఓటర్లు నిర్దేశిత గడువులోగా విచారణకు హాజరై తమ ఓటు హక్కుకు సంబంధించిన ఆధారాలను సమర్పించాలని సూచించారు.ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్లు శ్రీరామ్ ప్రణీత్, ఫణి కుమార్, ఆర్ డి ఓ రమేష్, ఎన్నికల విభాగం అధికారిని జయసుధ, రాజకీయ పార్టీల ప్రతినిధులు సుదర్శన్ రెడ్డి, మహ్మద్ సలీం, రాఘవ చౌదరి, రాములు, కెంచి నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

బండి సంజయ్ తెచ్చిన నిధులపై చర్చకు సిద్ధమా.?

రవీందర్ సింగ్‌కు బీజేపీ సవాల్

కరీంనగర్ బ్యూరో ,సెప్టెంబర్ 07, మన సాక్షి :

కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ అభివృద్ధికి ఒక్క రూపాయి కూడా తేవలేదన్న మాజీ మేయర్, బీఆర్ఎస్ నేత రవీందర్ సింగ్ వ్యాఖ్యలు రాజకీయ అజ్ఞానానికి నిదర్శనమని బీజేపీ కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు మండిపడ్డారు. సోమవారం పార్టీ పార్లమెంట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ రవీందర్ సింగ్ విసిరిన సవాల్‌ను తాము స్వీకరిస్తున్నామని, బండి సంజయ్ కృషితో కరీంనగర్‌కు వేల కోట్ల రూపాయల కేంద్ర నిధులు వచ్చాయని లెక్కలతో సహా నిరూపిస్తామని స్పష్టం చేశారు.

నిధుల వివరాలు తేలిన తర్వాత రవీందర్ సింగ్ తన వ్యాఖ్యలకు కట్టుబడి రాజకీయ సన్యాసానికి సిద్ధంగా ఉండాలని సవాల్ విసిరారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నగరపాలక సంస్థ అభివృద్ధి చెందకపోవడంతోనే ప్రజలు ఆ పార్టీని సింగిల్ డిజిట్‌కు పరిమితం చేశారని ఎద్దేవా చేశారు. ప్రజలు బీజేపీపై ఉంచిన విశ్వాసంతోనే నగరపాలక సంస్థపై కాషాయ జెండా ఎగిరిందన్నారు.ఈ సమావేశంలో కార్పొరేటర్లు బండారి వేణు, బండ రమణారెడ్డి, ఎన్నం లక్ష్మీప్రకాశ్, గాజ రమశివరాం, కర్రె పద్మ అనిల్, కొలిపాక శ్రీనివాస్, దేవసాని సరస్వతి సత్యనారాయణ, జాడి బాల్‌రెడ్డి, తోట అనిల్, వంగల రవిగోపాల్, కేఏపీపీ చంద్ర, అప్పాల శ్రీనివాస్, దయ్యాల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

420 హామీలు పై బీఆర్ఎస్ నిరసనగా ధర్నా

మహబూబ్నగర్ జిల్లా, సెప్టెంబర్ 07, మన సాక్షి:

నవాబుపేట తెలంగాణ అసెంబ్లీ వర్షాకాల సమావేశాల సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,మాజీ మంత్రి హరీశ్‌రావు సహా పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను పోలీసులు అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ నవాబుపేట మండల కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళన చేపట్టారు.మండల అధ్యక్షులు మాడెమోని నర్సింలు,మాజీ జెడ్పీటీసీ ముత్యాల రవీందర్‌రెడ్డిల ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రశ్నిస్తున్న బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులపై పోలీసుల వ్యవహారశైలి ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా ఉందని ఆరోపించారు.అనంతరం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అంబేద్కర్ చౌరస్తా నుంచి ఎంపీడీవో కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి ప్రజావాణిలో తహసీల్దార్ సురేష్,ఎంపీడీవో జయరాం నాయక్‌కు వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో నాయకులు గండు చెన్నయ్య, సంతోష్‌రెడ్డి,ప్రతాప్,గోపాల్‌గౌడ్,తాహేర్,మెండే అంజయ్య, సర్పంచులు కమలమ్మ కుమార్, భీమయ్య,యాదయ్య,హన్మంతు,రాజు నాయక్,మెండే శ్రీను, తిరుపతయ్య,నర్సింలు,రాజు, ప్రకాష్,ఫయాజ్,రమేష్,హన్మంతు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మద్యపాన రహిత గ్రామంగా పెరపళ్ళ..!

మార్పు దిశగా కీలక అడుగు

నారాయణపేట టౌన్, సెప్టెంబర్ 07,మన సాక్షి:

నారాయణపేట మండలంలో పెరపళ్ళ గ్రామం సామాజిక మార్పులో ఆదర్శంగా నిలిచింది. గ్రామస్థుల ఆరోగ్యం, కుటుంబాల ఆర్థిక అభివృద్ధి, శాంతిభద్రతలను మెరుగుపరచడమే లక్ష్యంగా గ్రామంలో సంపూర్ణ మద్య నిషేధాన్ని అమలు చేస్తూ పంచాయతీ ఏకగ్రీవ తీర్మానం చేసింది.మద్యం కారణంగా కుటుంబాలు ఆర్థికంగా చితికిపోవడం, కుటుంబ పోషణ భారంగా మారడం, ముఖ్యంగా యువత చెడిపోవడం, గ్రామంలో శాంతిభద్రతలు దెబ్బతినకుండా ఉండటాని గమనించిన సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువత ఈ కఠిన నిర్ణయం తీసుకున్నారు. మన గ్రామంలో నిబంధనలు ఉల్లంఘిస్తే, గ్రామ పంచాయతీ దగ్గర పిలిపించి అట్టి వ్యక్తులపై, గ్రామంలో ఉండే అందరి ప్రజలు ప్రజల సమక్షంలో వారిపై భారీ జరిమానాలు, విధిస్తామని హెచ్చరించారు. ఈ నిర్ణయం పట్ల ముఖ్యంగా మహిళలు, యువత, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

మాజీ సర్పంచ్ భర్త ప్రభుత్వ భూమిని కబ్జా చేసిండు

శివంపేట,సెప్టెంబర్ 07,మన సాక్షి:

శివంపేట మండలం లోని శభాష్ పల్లి గ్రామ శివారులో ప్రభుత్వ భూమిని గత సర్పంచ్ భర్త రంగంపల్లి సత్యం. శభాష్ పల్లి గ్రామ సర్పంచ్ అయ్యా గారి యాదగిరి ఆరోపించారు మండల కేంద్రమైన శివంపేటలో వారు విలేకరులతో మాట్లాడుతూ శభాష్ పల్లి గ్రామ శివారులో 261 లో ఆరు గుంటల ప్రభుత్వ భూమిని మాజీ సర్పంచ్ రంగంపల్లి పార్వతి భర్త రంగంపల్లి సత్యం భూములను కబ్జా చేయడం జరిగిందని వారు ఆరోపించారు మండల కేంద్రమైన శివంపేట ప్రజావాణిలో కూడా ఫిర్యాదు చేసినట్లు వారు చెప్పారు ఆరు గుంటల భూమి విలువ లక్ష రూపాయలు ఉంటుందని అక్రమ సంపాదన తోరే కబ్జాలు ప్రభుత్వ భూములను కబ్జా చేయడం ప్రయత్నం చేస్తున్నాడని ఆయన ఆరోపించారు లక్ష రూపాయలు విలువ చేసే ప్రభుత్వ భూమిని కబ్జాలు చేసే ప్రయత్నం చేయడం అన్యాయమని ఆయన ఆరోపించారు తీర్మానం మేరకు అక్కడ కొన్ని పూల మొక్కలను తొలగించవలసి వచ్చిందని ఆయన అన్నారు సంపద మాజీ సర్పంచ్ భర్త అన్యమని వారు ఆరోపించారు వెంటనే జిల్లా అధికారులు చర్యలు తీసుకొని ప్రభుత్వ భూమిని కాపాడాలని జిల్లా కలెక్టర్కు మండల అధికారులకు గ్రామ సర్పంచ్ అయ్యగారి యాదగిరి. కాంగ్రెస్ పార్టీ నాయకులు పానంగారి వెంకటేశం జోడు సత్య నారాయణ జోడు దినేష్. పరాట యాదగిరి కోదండ చారి నాయకులు తదితరులు ఉన్నారు.

హామీలు అమలు కోరితే కేసులు పెడతారా..?

నారాయణపేట టౌన్, సెప్టెంబర్ 07,మన సాక్షి :-

తెలంగాణలో 2023 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీలను వెంటనే అమలు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎస్. రాజేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి మరోమారు గుర్తు చేస్తూ సోమవారం జిల్లా కలెక్టర్ ప్రియాంక కు వినతిపత్రం సమర్పించారు. అంతకు ముందు యాద్గీర్ రోడ్డులోని మాజీ ఎమ్మెల్యే నివాసం నుంచి కలెక్టరేట్ వరకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో కలిసి భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. డప్పు వాయిద్యాలతో ఉత్సాహంగా సాగిన ఈ ర్యాలీలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యేఎస్. రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీలను నమ్మి ప్రజలు అధికారాన్ని అప్పగించారని అన్నారు. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు.

నాడు ఫ్రెండ్లీ పోలీసు... నేడు రేవంత్ పోలీసు:
బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పోలీసు వ్యవస్థను " ఫ్రెండ్లీ పోలీసు" గా ప్రజలకు చేరువ చేస్తే, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో అది "రేవంత్ పోలీసు"గా మారిపోయిందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే శ్రీ ఎస్. రాజేందర్‌రెడ్డి విమర్శించారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరడం కూడా రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో తప్పుగా మారిపోయిందని ఆయన అన్నారు.

మహిళ ఎమ్మెల్యేపై పోలీసుల తీరును నిరసిస్తూ రాస్తారోకో

శివంపేట,సెప్టెంబర్ 07,మన సాక్షి:

అసెంబ్లీ వద్ద నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి పైన ఆమె పట్ల అసెంబ్లీ వద్ద పోలీసుల తీరు అత్యంత దారుణంగా ఉందని వివరించడం పట్ల మండల కేంద్రమైన శివంపేట ఎంపీపీ కార్యాలయం ముందు మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్ ఆధ్వర్యంలో మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు సర్పంచులు ప్రజా ప్రతినిధులు భారీ సంఖ్యలో టెంట్ వేసి కాంగ్రెస్ ప్రభుత్వ తీరును రేవంత్ రెడ్డి తీరు పట్ల వారు విచుకుపడ్డారు. ఒక మహిళ ఎమ్మెల్యే సునిత లక్ష్మారెడ్డి పట్ల పోలీసుల తీరును దౌర్జన్యాన్ని నిరసిస్తూ మూడు గంటల పాటు ధర్నా రాస్తారోకో చేసి నిరసన వ్యక్తం చేశారు రాష్ట్ర ప్రభుత్వము మహిళా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి పట్ల మహిళా ఎమ్మెల్యే అని చూడకుండా పోలీసులు ఆమెను అవమానకరంగా వ్యవహరించడం మంచి పద్ధతి కాదని వెంటనే క్షమాపణ చెప్పాలని వారు రాష్ట్ర ప్రభుత్వం డిమాండ్ చేశారు.మండల పార్టీ అధ్యక్షుడు రమణ గౌడ్. సర్పంచులు ఎస్ నారాయణ రావు నరసయ్య. నాయకులు సోమ అశోక్ గన్నవరం దుర్గేష్. వడ్ల పాపయ చారి. వాకిటి హనుమత్ రెడ్డి వాకిటి బిక్షపతి రెడ్డి మైపాల్ రెడ్డి. మరి మహేందర్ రెడ్డి. లకావత్ రాజేందర్ నాయక్. రామచందర్ గౌడ్ పూస బలరాం. లక్ష్మీ నరసయ్య. ఆయా గ్రామాలకు చెందిన భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

ప్రజావాణి ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలి

నారాయణపేట టౌన్, సెప్టెంబర్ 07,మన సాక్షి :

ప్రజావాణి ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇచ్చి వీలైనంత త్వరగా వాటిని పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ లోని ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 12 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా సత్వరం పరిష్కరించాలన్నారు. శాఖల వారీగా ఆయా అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలించి వెంటనే పరిష్కరించాలి.అదనపు కలెక్టర్ శ్రీను, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

శ్రీ చంద్రశేఖర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

రామసముద్రం,సెప్టెంబర్ 07, మన సాక్షి:

అన్నమయ్య జిల్లా రామసముద్రం శ్రావణ మాసం ఆఖరి సోమవారం సందర్భంగా రామసముద్రం మండల కేంద్రం లోని దిగువపేటలో ని శ్రీ చంద్రశేఖర స్వామి ఆలయంలో భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుండే భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారికి రుద్రాభిషేకాలు, పంచామృత అభిషేకాలు చేశారు. అర్చకులు బాల స్వామి వేద మంత్రాలతో పూజలు, బిల్వ పత్రాలు, పూలతో స్వామిని అలంకరించారు.మహిళలు ఉపవాసం ఉండి శివనామ స్మరణతో ఆలయ ప్రాంగణంలో ప్రదక్షిణలు చేశారు. కుటుంబ సౌఖ్యం, సుఖశాంతులు కలగాలని భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.ఆలయంలో శ్రీ చంద్రశేఖర స్వామి ఆలయంలో స్వామి వారికి కైకాల పట్టాభి, సౌమ్య దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం పట్టాభి సౌమ్య దంపతులు ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

మేడ్చల్ మల్కాజిగిరి,సెప్టెంబర్ 07,మన సాక్షి

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, కీసర మండలం, రాంపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఎంఆర్‌పీఎస్ కమిటీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ అధ్యక్షులు బండెల పరమేష్, ఉపాధ్యక్షులు మీసాల భాస్కర్, ప్రధాన కార్యదర్శి మంచాల నర్సింగరావు, నాయకులు మంచాల మహేందర్, పొడువల్ల రవి తదితరులు పాల్గొన్నారు.

ఆశ వర్కర్ల సమస్యలపై అసెంబ్లీలో చర్చించాలి

శివంపేట,సెప్టెంబర్ 07,మన సాక్షి:

ఆశ వర్కర్ల సమస్యల పైన అసెంబ్లీలో చర్చించాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రమైన శివంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ కి ఆశ వర్కర్ల సిఐటియు ఆధ్వర్యంలో వారికి వినతిపత్రం అందజేశారు. మండల కేంద్రమైన శివంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వినతి పత్రం అందజేసిన అనంతరం ఆశ వర్కర్లు సమస్యలను వెంటనే అసెంబ్లీలో చర్చించి పరిష్కరించాలని వారు డిమాండ్ చేస్తూ ఈనెల 8న ఇందిరాపార్కు లో ధారణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని వారు చెప్పారు ఈ ధర్నా కార్యక్రమానికి ఆశ వర్కర్లందరూ అధిక సంఖ్యలో హాజరు కావాలని ఆశ వర్కర్లు తెలిపారు. ఆశ వర్కర్ల సమస్యల పైన అసెంబ్లీలో చర్చించి వారికి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఆశ వర్కర్లు పద్మ రేణుక వీరమణి వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

అంతర్జాతీయ వేదికపై సత్తా చాటిన యువ క్రీడాకారుడు

సౌత్ ఏషియన్ డ్రిప్ట్‌బాల్ పోటీల్లో స్వర్ణ పతకం సాధించిన గౌరీశంకర్

నారాయణపేట టౌన్, సెప్టెంబర్ 07,మన సాక్షి :

నారాయణపేట జిల్లా ధన్వాడ మండలం మందిపల్లి గ్రామానికి చెందిన యువ క్రీడాకారుడు బడుగు గౌరీశంకర్ నేపాల్ రాజధాని ఖాట్మండులో జరిగిన సౌత్ ఏషియన్ డ్రిప్ట్‌బాల్ పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచి స్వర్ణ పతకం సాధించడం జిల్లాకు గర్వకారణమని జిల్లా కలెక్టర్ ప్రియాంక అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభను చాటుతూ స్వర్ణ పతకం సాధించిన గౌరీశంకర్‌ను సోమవారం కలెక్టరేట్ లో కలెక్టర్ అభినందించారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన యువ క్రీడాకారుడు అంతర్జాతీయ వేదికపై ప్రతిభ కనబరచడం ఎంతో స్ఫూర్తి దాయకమన్నారు. గౌరీశంకర్ భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని విజయాలు సాధించాలని, తద్వారా దేశానికి, రాష్ట్రానికి, నారాయణపేట జిల్లాకు మరింత కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని కలెక్టర్ ఆకాంక్షించారు.యువత చదువుతో పాటు క్రీడలపై కూడా ఆసక్తి పెంచుకుని తమ ప్రతిభను వెలికితీసుకోవాలని ఆమె సూచించారు. క్రీడల్లో రాణించే యువతకు ప్రోత్సాహం అందించేందుకు ప్రభుత్వం పలు చర్యలు చేపడుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి వెంకటేష్ శెట్టి తదితరులు పాల్గొన్నారు.

మామిడి కుంట ఆక్రమణ తొలగింపు

అక్రమ సాగు పై ఉక్కుపాదం

రామసముద్రం,సెప్టెంబర్ 07,మన సాక్షి:

అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలంలోని మినికి రెవెన్యూ గ్రామానికి చెందిన మామిడి కుంట 134/2 సర్వే నెంబర్ పైకి 6 ఎకరాల 40 సెంట్లు ఆక్రమణ తొలగింపు జరగడం జరిగిందని తహసీల్దార్ మహమ్మద్ హజారుద్దీన్ తెలిపారు. ఈ సందర్భంగా మినికి మామిడి కుంట లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మామిడి కుంట చాలాసార్లు ఆక్రమణకు గురైందని ఇదివరకు ఎన్నోసార్లు కూడా ఇది ప్రభుత్వం భూమి ఇందులో ఎవరూ ప్రవేశించరాదని, హెచ్చరిక బోర్డును కూడా ఏర్పాటు చేయడం జరిగింది.అయినా కూడా సాగు చేసి ఏకంగా వరి మడి కూడా నాట్లు జరుగుతుండడంతో పోలీస్ శాఖ,మా సిబ్బంది సహాయంతో దురాక్రమణ చేసి సాగు చేస్తున్న మామిడి కుంటను స్వాధీనం చేసుకోవడం జరిగిందని, ఇక మీదట మామిడి కుంట తో పాటు ఇంకో కుంట కూడా అక్రమాలకు పాల్పడ్డారని దాదాపు 10 ఎకరాలకు పైన ఉన్న ఈ కుంటలను సర్వే చేసి బౌండరీ వేయడం జరుగుతుంది తెలిపారు.ఇక మీదట ఈ కుంటలను ఆక్రమించి ఎవరైనా సాగుచేయాలని చూస్తే ఎటువంటి వారైనా కూడా చట్టపరమైన చర్యలు తీసీకుని, క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తహసీల్దార్ మహమ్మద్ హజారుద్దీన్ తెలిపారు.ఈ సమావేశంలో ఆర్ ఐ వసీం అహ్మద్, విఆర్ఓ రామచంద్ర, గంగాధర్,రెవెన్యూ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో విఫలం

ఆమనగల్లు,సెప్టెంబర్ 07, మన సాక్షి:

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తవుతున్నా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ నాయకులు సోమవారం ఆమనగల్లు ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వినతిపత్రం సమర్పించారు.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు 8వ వార్డు కౌన్సిలర్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎనమళ్ల రమేష్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు పొనుగోటి అర్జున్‌రావు నాయకులు కార్యకర్తలు ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి కల్వకుర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి,మాజీ ఎమ్మెల్యే గుర్క జైపాల్‌యాదవ్ ముఖ్య అతిథిగా హాజ రయ్యారు. ఈ కార్యక్రమంలో రాంనుంతల సర్పంచ్, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు శ్రీను నాయక్, కౌన్సిలర్లు నాగిళ్ల జగన్, దుడ్డు ఆంజనేయులు, సీనియర్ నాయకులు సయ్యద్ ఖలీల్, ఎంగళి రఘు,సైదులు గౌడ్,చుక్క నిరంజన్,కమటం వెంకటయ్య, వస్పుల సాయిలు,లండం యాదయ్య,రమేష్ నాయక్, దేరంగుల వెంకటేష్,కొమ్ము ప్రసాద్, రాముల మహేష్, మహేష్,పుల్లారెడ్డి శ్రీశైలం, మాలేపల్లి పరమేష్, శ్రీరాములు పాల్గొన్నారు.

వినాయక చవితి వేడుకలు ప్రశాంతంగా నిర్వహించాలి..!

నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు కరీంనగర్ రూరల్ ఏసీపీ విజయ్‌కుమార్

కరీంనగర్ బ్యూరో సెప్టెంబర్ 07, మనసాక్షి :

వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వహించాలని కరీంనగర్ రూరల్ ఏసీపీ విజయ్‌కుమార్ సూచించారు. కొత్తపల్లి పోలీసుల ఆధ్వర్యంలో చింతకుంటలోని ఓ ప్రయివేట్ ఫంక్షన్ హాల్లో మండలంలోని ప్రజాప్రతినిధులు, వినాయక మండపాల నిర్వాహకులు, ప్రజలతో కలసి పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవాల నిర్వహణకు సంబంధించి పలు సూచనలు చేశారు. వినాయక మండపాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు ముందుగానే పోలీసుల అనుమతులు తీసుకోవాలని సూచించారు. ప్రతి మండపం వద్ద భద్రతను దృష్టిలో ఉంచుకుని కనీసం ఇద్దరు నిర్వాహకులు నిరంతరం అందుబాటులో ఉండేలా చూసుకోవాలని తెలిపారు. మండపాల వద్ద సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని, పరిసర ప్రాంతాల్లో అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఉత్సవాల సమయంలో భక్తులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మండపాల వద్ద రాకపోకలకు అంతరాయం లేకుండా ఏర్పాట్లు చేసుకోవాలని పోలీసులు సూచించారు. మండపాల వద్ద విద్యుత్ కనెక్షన్లు, తీగలు, ఇతర విద్యుత్ పరికరాల విషయంలో జాగ్రత్తలు పాటించాలని, అగ్ని ప్రమాదాలకు అవకాశం లేకుండా ముందస్తు భద్రతా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎలాంటి సమస్య తలెత్తినా వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ సమావేశంలో కొత్తపల్లి సీఐ బిల్ల కోటేశ్వర్, ఎస్సై సాంబమూర్తితో పాటు విద్యుత్ అధికారులు ప్రజాప్రతినిధులు, వినాయక మండపాల నిర్వాహకులు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు

రామసముద్రం, సెప్టెంబర్ 07, మన సాక్షి:

అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలం పెద్దకురప్పల్లె మట్లవారిపల్లె జిల్లా ప్రాథమీక, జిల్లా పరిషత్ పాఠశాల సీఆర్సీ పరిధిలో సోమవారం గురుపూజోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా సీఆర్సీ పరిధిలోని గురువులందరినీ సీఆర్సీ ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ నాయుడు సోమవారం ఘనంగా సన్మానించారు. గురువులను మెమెంటో, ప్రశంసా పత్రం మరియు శాలువాలతో సత్కరించి గురువు సమాజానికి ఆదర్శప్రాయుడని ప్రశంసించారు.ఈ కార్యక్రమానికి సహకారం అందించిన మోడల్ ప్రైమరీ ఇంగ్లీష్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు మహీధర్ రెడ్డి, ఉపాధ్యాయులను అభినందించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి హేమలత, ఆంజనేయులు, సీఆర్సీ జాయింట్ సెక్రటరీ మహిధర్ రావు, సీఆర్పీలు, ఉపాధ్యాయులు హాజరయ్యారు.

420 హామీలను తక్షణమే అమలు చేయాలి

పటాన్ చెరు, సెప్టెంబర్ 07,మన సాక్షి:

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1,000 రోజులు పూర్తవుతున్నా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం గుమ్మడిదల మున్సిపల్ కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అధికారులకు వినతిపత్రం అందజేశారు.

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రకటించిన 420 హామీల్లో ఏ ఒక్క హామీని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేదని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ విమర్శించారు.

ఎన్నికల సమయంలో ఇచ్చిన 420 హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు ఇబ్బందులు కలిగిస్తున్న 22ఎ నిషేధిత జాబితా నుంచి పట్టా భూములను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు మేడిపల్లి మురళి, సురభి కుమార్ గౌడ్, శ్రీచూర్ణం చక్రపాణి, అభిషెట్టి రాజశేఖర్, కో ఆప్షన్స్ సభ్యులు ఫయాజ్, సీనియర్ నాయకులు ఆలేటి శ్రీనివాస్ రెడ్డి, చిమ్ముల దేవేందర్ రెడ్డి, వేణు హుస్సేన్,మహేష్, శ్రీనివాస్ రెడ్డి, తుపాకుల రాజు,శేఖర్ రెడ్డి, మంగయ్య, గోపాల్, వెంకటేష్, సత్తయ్య, పోచయ్య, వినోద్ గౌడ్, రమేష్, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

మల్కాజిగిరిలో వ్యక్తి అదృశ్యం

మేడ్చల్ మల్కాజిగిరి,సెప్టెంబర్ 07,మన సాక్షి:

మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ వ్యక్తి అదృశ్యమైన ఘటన చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. మల్కాజిగిరి భవానీనగర్‌లో నివాసం ఉంటున్న కుమ్మరి శ్యామల భర్త కుమ్మరి నాగభూషణం (50) వ్యవసాయం చేస్తూ జీవిస్తున్నారు. ఆరోగ్యం బాగాలేకపోవడంతో ఆగస్టు 31న చికిత్స నిమిత్తం మల్కాజిగిరికి వచ్చి ఆస్పత్రిలో వైద్యం చేయించుకున్నారు. అనంతరం ఈనెల 6న ఇంట్లో ఎవరికీ చెప్పకుండా బయటకు వెళ్లిపోయారు. అప్పటి నుంచి ఆయన ఆచూకీ లభించలేదు. అదృశ్యమైన వ్యక్తి ఎత్తు 5.2 అడుగులు, కోలముఖం, చామనచాయ రంగు కలిగి ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఆయన ఆచూకీ తెలిసిన వారు లేదా ఎక్కడైనా కనిపించిన వారు 7893299671 నంబర్‌కు లేదా మల్కాజిగిరి పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

నిరుపేదలకు నిత్యావసర సరుకుల పంపిణీ

మేడ్చల్ మల్కాజిగిరి,సెప్టెంబర్ 07, మన సాక్షి:

గూడెం గ్రామంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ శాశ్వత చైర్మన్ చిట్నేని మాధవి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. మొత్తం 25 మంది నిరుపేదలకు 11 రకాల నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమానికి సుమారు రూ.70 వేల వ్యయం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ తాటిపల్లి శంకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పేద కుటుంబాలకు అండగా నిలుస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో విద్యాసాగర్ రావు, ఉపసర్పంచ్ దగ్గు భవిత నవీన్, వార్డు సభ్యులు పరశురాములు, అభిషేక్ గౌడ్, ఆలయ కమిటీ చైర్మన్ బాలమల్లు, మాజీ ఎంపీటీసీ శ్రీధర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిట్నేని ఆంజనేయ రావు, మాజీ ఎంపీపీ చిట్నేని శ్రీనివాసరావు,మాజీ ఉపసర్పంచ్ లక్ష్మీపతి గౌడ్, గిరి, డాక్టర్ రత్నాకర్, తదితరులు పాల్గొన్నారు.

పంట నమోదు,ఈ-కేవైసీ తప్పనిసరి

తుగ్గలి, సెప్టెంబర్ 07,మన సాక్షి:

తుగ్గలి మండలంలో ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో సుమారుగా 65 వేల ఎకరాల్లో పంటలు సాగు చేసినట్లు మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు తెలిపారు. ఇప్పటివరకు సుమారుగా 58 వేల ఎకరాల్లో పంట నమోదు పూర్తయినట్లు పేర్కొన్నారు. రైతులందరూ ఈ నెల 15వ తేదీలోపు పంట నమోదు, ఈ-కేవైసీ ప్రక్రియను తప్పనిసరిగా పూర్తి చేసుకోవాలని సూచించారు. పీఎం కిసాన్ పథకం కింద లబ్ధి పొందుతున్న రైతులు కూడా ఈ-కేవైసీ చేయించుకోవాలని కోరారు. మండలంలో జూలై, ఆగస్టు నెలల్లో ఆశించిన స్థాయిలో వర్షపాతం నమోదు కాలేదని తెలిపారు. జూలైలో సాధారణ వర్షపాతం 97 మి.మీ. కాగా కేవలం 2.6 మి.మీ. వర్షపాతం నమోదైనట్లు చెప్పారు. ఆగస్టులో సాధారణ వర్షపాతం 97.6 మి.మీ. కాగా 38 మి.మీ. మాత్రమే నమోదైందన్నారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో పచ్చగా ఉన్న పొలాల్లో పంటల ఎదుగుదలకు అవసరమైన చర్యలు చేపట్టాలని రైతులకు సూచించారు. ముఖ్యంగా 13:0:45 ఎరువును పిచికారీ చేసుకోవడం ద్వారా పంటలను వర్షాభావ పరిస్థితుల నుంచి తట్టుకునేలా చేసుకోవాలని రైతు సోదరులను కోరారు.

కరువు కష్టాల్లో ప్రజలు.. ప్రభుత్వం స్పందించాలి

తుగ్గలి, సెప్టెంబర్ 07,మన సాక్షి:

ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం ఇకనైనా అమలు చేయాలని మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ డిమాండ్ చేశారు. సోమవారం చిన్న జొన్నగిరి గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు లోకనాథ్‌రెడ్డి నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు.బీసీలకు 50 ఏళ్ల దాటిన వారికి సామాజిక పింఛన్లు ఇస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరారు. 19 ఏళ్ల నిండిన మహిళలకు నెలకు రూ.1,500, నిరుద్యోగులకు నెలకు రూ.3,000 నిరుద్యోగ భృతి ఇస్తామని ఎన్నికల సమయంలో ప్రకటించిన హామీలను కూడా నెరవేర్చాలని అన్నారు. సమస్యలు పరిష్కరించడంలో జాప్యం చేస్తే ప్రజల తరఫున వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

పెన్షన్ దరఖాస్తుల ప్రక్రియ కొనసాగుతోంది

రామసముద్రం సెప్టెంబర్ 07,మన సాక్షి:

అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలంలో నూతన పెన్షన్లకు దరఖాస్తుల స్వీకరణ సోమవారం ప్రారంభమైంది.మండలంలోని 15 స్వర్ణ గ్రామ కార్యాలయాల్లో అర్హులైన వారు పెన్షన్ కోసం దరఖాస్తులు సమర్పించారు. స్పెషల్ ఆఫీసర్ అన్నపూర్ణ ఎంపిడిఓ కార్యాలయం లో మాట్లాడుతూ 302దరఖాస్తులు అందాయని,వీటిలో 96 దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేసినట్లు తెలిపారు. దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ కొనసాగుతోందన్నారు.

కంట్లో వైద్యులు 24 గంటలు అందుబాటులో ఉండాలి

ప్రజావాణిలో వినతి

కంట్లి , సెప్టెంబర్ 07,మన సాక్షి :

కంట్లి మండల కేంద్రంలో 24 గంటల పాటు వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడంతో పాటు ఆసుపత్రిలో ఎంబీబీఎస్ వైద్యుడిని నియమించాలని కోరుతూ దెగుల్ వాడి గ్రామానికి చెందిన షేక్ అహ్మద్ ప్రజావాణిలో అధికారులకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. మండల కేంద్రంలో రాత్రి వేళల్లో అత్యవసర వైద్య సేవలు అందుబాటులో లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రాత్రి సమయంలో అనారోగ్యం లేదా అత్యవసర పరిస్థితి ఏర్పడితే ప్రభుత్వ ఆసుపత్రిలో అవసరమైన వైద్య సేవలు అందకపోవడం, స్థానికంగా ఉన్న ప్రైవేట్ ఆసుపత్రులు సైతం రాత్రివేళల్లో మూసివేయడంతో రోగులను అత్యవసరంగా నారాయణఖేడ్‌కు తరలించాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని పేర్కొన్నారు. అత్యవసర సమయంలో చికిత్స కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి రావడంతో సమయం వృథా కావడంతో పాటు రోగుల ప్రాణాలకు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా పేద, సామాన్య కుటుంబాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. 24 గంటల పాటు ఆసుపత్రి వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడంతో పాటు ఎంబీబీఎస్ వైద్యుడిని నియమించి, రాత్రి వేళల్లో అత్యవసర వైద్య సేవలు అందించేందుకు తగిన సిబ్బందిని ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు.ప్రజల ఆరోగ్యం, అత్యవసర పరిస్థితుల్లో ప్రాణ రక్షణను దృష్టిలో ఉంచుకుని తమ వినతిని పరిశీలించి తక్షణమే చర్యలు తీసుకోవాలని మల్లా షేక్ అహ్మద్ అధికారులను కోరారు.

శ్రీలక్ష్మీ సుదర్శన మహా యజ్ఞం ప్రారంభం

మేడ్చల్ మల్కాజిగిరి,సెప్టెంబర్ 07,మన సాక్షి:

ఆల్వాల్ శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీ లక్ష్మీ సుదర్శన మహా యజ్ఞం ప్రారంభం.ఆల్వాల్ బాలాజీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీ లక్ష్మీ సుదర్శన మహా యజ్ఞం సోమవారం ప్రారంభమైంది. మూడు రోజుల పాటు జరిగే ఈ యాగాన్ని నూతన ఈఓ సతీష్ కుమార్ ప్రారంభించారు. ప్రజల క్షేమం, భక్తుల అభీష్టం మేరకు యాగాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధాన క్రతువు నిర్వహణ ఆచార్యులు విజయ సారథి, ప్రధాన అర్చకులు రఘు పంతులు, వంశీ పంతులు, శ్రీనివాస్ పంతులు పాల్గొన్నారు. అలాగే ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు వెంకటరామిరెడ్డి, నిమ్మ సుమతి, రామచంద్రరావు, శ్రీనివాస్ గౌడ్, శారద, విజయ, శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గణేష్ ఉత్సవాలపై అగ్నిమాపక శాఖ ముందస్తు సమావేశం

రామసముద్రం,సెప్టెంబర్ 07, మన సాక్షి:

వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా రామసముద్రం మండలంలోని గణేష్ విగ్రహాల నిర్వాహకులతో ముందస్తు సమావేశం ఆర్ఆర్ ఫంక్షన్ హాలు వద్ద సోమవారం పుంగనూరులో ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి విచ్చేసిన పత్రికా విలేకరులకు పేరుపేరునా అగ్నిమాపక శాఖ తరపున వందనాలు తెలియజేస్తున్నామని ఇన్చార్జ్ ఫైర్ ఆఫీసర్ కె. సురేష్ బాబు తెలిపారు.ఈ సమావేశంలో వినాయక మండప నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.సురేష్ బాబు మాట్లాడుతూ రామసముద్రం మండలంలో ప్రతి వినాయక మండపం వద్ద 200 లీటర్ల నీరు నిల్వ ఉంచుకోవాలని రెండు సంచుల ఇసుక సిద్ధంగా ఉంచుకోవాలని విద్యుత్ వైర్ల విషయంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలి వెలిగించే జ్యోతుల వద్ద జాగ్రత్తలు పాటించాలని ఈ సూచనలు పాటిస్తే ఎలాంటి అగ్ని ప్రమాదాలు జరగవని, ప్రాణ, ఆస్తి నష్టాలు నివారించవచ్చని ఇతరులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వినాయక ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని నిర్వాహకులకు సూచించారు.ఈ సమావేశంలో అగ్నిమాపక అధికారి సుబ్బరాయుడు, కె. సురేష్ బాబు,విద్యుత్ అధికారులు రెవిన్యూ, అగ్నిమాపాక సిబ్బంది,ప్రజలు హాజరయ్యారు.

మహిళా ఎమ్మెల్యేల పట్ల పోలీసుల తీరు సిగ్గుచేటు

పటాన్ చెరు, సెప్టెంబర్ 07,మన సాక్షి:

అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యేందుకు వెళ్తున్న బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీల పట్ల రాష్ట్ర ప్రభుత్వం, పోలీసులు వ్యవహరించిన తీరును నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పటాన్‌చెరు పట్టణంలోని జాతీయ రహదారిపై నిరసన ధర్నా నిర్వహించారు. పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పిలుపు మేరకు నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమంలో సీనియర్ నాయకులు గూడెం మధుతో కలిసి బీఆర్ఎస్ నాయకులు మాద్రి పృథ్వీరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పృథ్వీరాజ్ మాట్లాడుతూ, బీఆర్ఎస్ పార్టీ మహిళా ఎమ్మెల్యేల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరు అత్యంత సిగ్గుచేటని తీవ్రంగా విమర్శించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు, మహిళలు, పార్టీ శ్రేణులు, అభిమానులు, ఎంపిఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బాలాజీ వేంకటేశ్వర స్వామి ఆలయ ఈఓగా సతీష్ కుమార్

మేడ్చల్ మల్కాజిగిరి,సెప్టెంబర్ 07,మన సాక్షి:

అల్వాల్ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయ ఎగ్జిక్యూటివ్ అధికారి (ఈఓ)గా సతీష్ కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన ఇటీవల ఆలయ ఈఓగా బాధ్యతలు స్వీకరించినట్లు తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆలయ నిర్వహణ, భక్తులకు అందుతున్న సౌకర్యాలు, ఆలయ అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి సారించినట్లు సతీష్ కుమార్ పేర్కొన్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆలయ అభివృద్ధికి కమిటీ సభ్యులు, అర్చకులు, భక్తుల సహకారంతో ముందుకు సాగుతామని ఆయన వెల్లడించారు.

కొత్త పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకోండి..!

రామసముద్రం సెప్టెంబర్ 07, మన సాక్షి:

అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలం పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు కొత్త పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకోవాలని ఎం పి డి ఓ లతీఫ్ ఖాన్ తెలియజేశారు.ఈ సందర్భంగా ఎంపిడిఓ కార్యాలయం లో సోమవారం ఆయన మాట్లాడుతూ వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, గీత/చేనేత కార్మికులు, మత్స్యకారులు మొదలైన వారు సోమవారం నుండి దరఖాస్తుల స్వీకరణ మరియు రీట్రీ ప్రక్రియ ప్రారంభం అవుతుందని తెలిపారు.రైస్ కార్డ్ ఆదాయ ధృవీకరణ పత్రం, ఆధార్, సదరం పత్రం దివ్యాంగులకు భర్త డెత్ సర్టిఫికేట్ వితంతువులకు తీసుకొని సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్ ద్వారా ఆన్‌లైన్ అప్లై చేసి అక్నాలెడ్జిమెంట్ స్లిప్ పొందాలని అన్నారు.అధికారుల ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తయ్యాక పక్కాగా కొత్త పెన్షన్లు మంజూరు చేస్తామని లతీఫ్ ఖాన్ అన్నారు .

గాయపడిన జింక పిల్లకు చికిత్స

కంట్లి, సెప్టెంబర్ 07,మన సాక్షి :

కంట్లి మండలం చౌకన్ పల్లి శివారులో తీవ్రంగా గాయపడిన జింక పిల్లను యువకుడు రక్షించాడు. గ్రామానికి చెందిన రాజు పటేల్ సోమవారం పొలానికి వెళ్తుండగా గాయపడి ఉన్న జింక పిల్లను గుర్తించి కంట్లి పశువైద్య శాలకు తరలించారు. ఎల్ఎస్ఏ వైద్యుడు బసవయ్య స్వామి చికిత్స అందించారు. జింక పిల్ల ముందు కాలు విరిగిందని గుర్తించి కట్టు కట్టి ఇంజక్షన్ ఇచ్చారు. సిర్గాపూర్ ఫారెస్ట్ సెలక్షన్ ఆఫీసర్ రాముడు కు సమాచారమేమివ్వగా ఆయన వచ్చి జింక పిల్లను స్వాధీనం చేసుకున్నారు. నాణ్యమైన వైద్యంమందించి నారాయణఖేడ్ పార్కులో వదిలిపెడతామని తెలిపారు.

మదనపల్లె ఓటర్ల జాబితాలో తీవ్ర అక్రమాలు

సమగ్ర విచారణ జరిపించాలి జిల్లా కలెక్టర్‌కు వైఎస్సార్‌సీపీ వినతి

మదనపల్లె,సెప్టెంబర్ 07, మన సాక్షి:

అన్నమయ్య జిల్లా మదనపల్లి మున్సిపాలిటీ ఇటీవల విడుదల చేసిన ఓటర్ల జాబితాలో తీవ్ర స్థాయిలో తప్పులు, అక్రమాలు చోటుచేసుకున్నాయని వైఎస్సార్‌సీపీ ఆరోపించింది. వాస్తవంగా ఒక వార్డులో నివసిస్తున్న ఓటర్లను ఎలాంటి సంబంధం లేని ఇతర వార్డులకు మార్చడం ద్వారా ఓటర్లను తీవ్ర అయోమయానికి, ఇబ్బందులకు గురిచేస్తున్నారని పేర్కొంది.ఈ విషయంపై వైఎస్సార్‌సీపీ తరఫున 164-మదనపల్లె అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఎన్. నిసార్ అహ్మద్ జిల్లా కలెక్టర్, మరియు మునిసిపల్ కమిషనర్ కు వినతిపత్రం సమర్పించి, ఓటర్ల జాబితాలోని అవకతవకలపై తక్షణమే సమగ్ర విచారణ జరిపించాలని కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాజాగా విడుదలైన ఓటర్ల జాబితాలో అనేక మంది ఓటర్లను వారి వాస్తవ నివాస ప్రాంతాలకు సంబంధం లేని వార్డులకు మార్చినట్లు తమ దృష్టికి వచ్చిందని నిసార్ అహ్మద్ తెలిపారు. ఉదాహరణకు శ్రీ వి. శ్రీనివాసులు రెడ్డి, ఇంటి నంబర్ 15-50, శ్రీరాములు వీధిలో నివసిస్తున్నప్పటికీ, వాస్తవంగా వార్డు నంబర్ 13 పరిధిలోకి రావాల్సిన ఆయనను వార్డు నంబర్ 15లో సీరియల్ నంబర్ 1130గా చేర్చారని తెలిపారు. అదేవిధంగా అదే ప్రాంతంలో నివసిస్తున్న శ్రావణ్ రెడ్డిని వార్డు నంబర్ 14లో సీరియల్ నంబర్ 670గా చూపించారని పేర్కొన్నారు. మరోవైపు ఇంటి నంబర్ 17/89-5-2-2-బి లో నివసిస్తున్న వ్యక్తిని వార్డు నంబర్ 13లో సీరియల్ నంబర్ 886గా చేర్చినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పార్టీ మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి వి ఎస్ రెడ్డి,మాజీ వైస్ చైర్మన్ జింకా చలపతి, వైఎస్సార్‌సీపీ మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి వి.ఎస్. రెడ్డి, మాజీ కౌన్సిలర్లు ఎన్ ఇర్ఫాన్ ఖాన్ , గుండ్లూరు రఫీక్, టి ఏ సి సభ్యుడు కరీముల్లా, రాజేశ్, ఈశ్వర్ నాయక్, శ్రీనివాసులు, పాల్ చంద్రశేఖర్, ఆంజనేయులు, నాయకులు మాధవ రెడ్డి, సోషల్ మీడియా కార్యదర్శి సోమశేఖర్ రెడ్డి, గ్రానైట్ మహేశ్, ఎన్ నవాజ్ అలీ ఖాన్, బయ్యారెడ్డి, బొమ్మి శెట్టి మధు , నాగిరెడ్డి, సాంబశివా రెడ్డి, ఆవుల విశ్వనాథ్ , సుబ్రహ్మణ్యం, షేక్ జబి, నూర్ మొహియుద్దీన్ ఖాన్, నరసింహులు , శారదా రెడ్డి, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

నర్సింహులపేట,సెప్టెంబర్ 07, మన సాక్షి:

విద్యార్థులు చదువుతో పాటుగా అన్ని రంగాల్లో రాణించాలని యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి రేఖఅనిల్ యాదవ్ ,యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు నిమ్మల శ్రీనివాస్, నర్సింహులపేట గ్రామ ఉప సర్పంచి కాసయాకయ్య అన్నారు.శ్రీకృష్ణాష్టమి పురస్కరించుకుని మండల కేంద్రంలోని యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు.జయపురం ఉన్నత పాఠశాల విద్యార్థులకు నర్సింహులపేట యాదవ సంఘం ఆధ్వర్యంలో రాత పుస్తకాలు, పెన్నులు,ఇతర సామాగ్రిని సోమవారం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువు,క్రమశిక్షణ తో పాటుగా సాంస్కృతిక కార్యక్రమాల్లో రాణించి ఉన్నత స్థానాలకు ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో జయపురం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఓరుగంటి వెంకటయ్య, యాదవసంఘం కుల పెద్దలు రేఖ అయిలయ్య, కోడి అయిలయ్య,రేఖనర్సయ్య, ఎల్లావుల ఉప్పలయ్య,నిమ్మల సురేష్,భారీ రమేష్, శివప్రసాద్, గంగయ్య,సభ్యులు ఎల్లావులా శేఖర్,నన్నబోయిన ఉమేష్, అశోక్,పున్నపుర్తి అయిలయ్య పలువురు పాల్గొన్నారు.

నూతన ప్రెస్ క్లబ్ కార్యవర్గానికి అభినందనలు

నర్సింహులపేట,సెప్టెంబర్ 07, మన సాక్షి:

మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండల కేంద్రంలోని నూతన ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులను సోమవారం కల్లుగీత కార్మిక సంఘం సభ్యులు కలిసి ఘనంగా అభినందించారు. నూతనంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సలుగు నాగన్న, ప్రధాన కార్యదర్శి చెలిమల్ల గణేష్,ఉపాధ్యక్షుడు నిమ్మల నరేష్,కోశాధికారి ఎర్ర వెంకట్రామ్నర్సయ్య,గౌరవ సభ్యులు చౌదారపు శ్రీనివాస్ తో పాటు కార్యవర్గ సభ్యులకు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కల్లుగీత కార్మిక సంఘం సభ్యులు మాట్లాడుతూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో పాత్రికేయుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. ఈకార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం సభ్యులు,కేజీ కేఎస్ రాష్ట్ర నాయకుడు డొనికెన రామన్న,చిర్ర సతీష్, నర్సింహులపేట కొమ్ములవంచ గ్రామ ఉపసర్పంచ్ లు రాంమ్మూర్తి, కాస యాకయ్య , నాయకులు సోమన్న, తిరుమలేష్, శ్యాం కుమార్, లక్ష్మారెడ్డి రామ్మూర్తి తదితరున్నారు. ప్రెస్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు యూనిఫాం పంపిణీ

కంగ్టి, సెప్టెంబర్ 07, మన సాక్షి :

సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల ఎడ్లరేగడి తాండ ప్రాథమిక పాఠశాలలో సోమవారం విద్యార్థులకు సర్పంచ్ ఇరికి బాయి, ఉపాధ్యాయురాలు దీప్తితో కలిసి యూనిఫాం అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాల హెడ్ మాస్టర్ మాట్లాడుతూ పాఠశాలలోని 36 మంది విద్యార్థిని విద్యార్థులకు ఒక్కొక్కరికి ఒక జతల చొప్పున 36 జతలు వచ్చాయని. చిన్న గ్రామ పంచాయితీ అయినా కూడా విద్యార్థులు 36 మంది విద్యార్థులు పాఠశాలకు వస్తున్నారని, తెలంగాణ ప్రభుత్వం గవర్నమెంట్ పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనంతో పాటు బట్టలు పంపిణీ చేస్తూ విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు భారం కాకుండా చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో వివో లీడర్ గంగమణి, ఉప సర్పంచ్ ఇందిరా బాయి, విద్యార్థులు ఉన్నారు.

ప్రభుత్వ భూముల్లో కబ్జాలు తొలగించాలి

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 07,మన సాక్షి:

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం లో జగద్గిరిగుట్ట ప్రాంతంలో ప్రభుత్వ భూముల్లో అక్రమ కబ్జాలను వెంటనే తొలగించాలని మహా ఆది జాంబవ దేవాలయ కమిటీ అధ్యక్షులు ఎర్ర యాకన్న డిమాండ్ చేశారు.సోమవారం కుత్బుల్లాపూర్ మండల కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా యాకన్న మాట్లాడుతూ జగద్గిరిగుట్ట సర్వే నంబర్ 348/1లో రాత్రికి రాత్రే అక్రమ కబ్జాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు,ప్రభుత్వ భూములను ఆక్రమించే వారిపై ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ కింద కేసులు నమోదు చేసి కబ్జాలను తొలగించాలని కోరారు. కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ ఆల్వాల్ భాస్కర్, ఉపాధ్యక్షులు వల్లూరి బాబు, జాయింట్ సెక్రెటరీ సోమారపు రాజు, సభ్యులు అచ్చిగళ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కారులో చెలరేగిన మంటలు.. వ్యక్తి సజీవదహనం

దుండిగల్: కారులో మంటలు చెలరేగడంతో అందులో ఓ వ్యక్తి సజీవదహనమయ్యాడు. తీవ్ర కలకలం సృష్టించిన ఈ ఘటన దుండిగల్ ఠాణా పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బౌరంపేట అవుటర్ సర్వీస్ రోడ్డుకు పక్కన ఓ విల్లా గేటెడ్ కమ్యూనిటీలో కార్తీక్ (40) అనే వ్యక్తి నివాసముండేవాడు. అదే ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న రెండు పడక గదుల గృహ సముదాయం సమీపంలోని రోడ్డుపైన సోమవారం ఉదయం 7.30 గంటల ప్రాంతంలో కారులో మంటలు చెలరేగాయి. అందులో ఉన్న కార్తీక్ (40)సజీవ దహనమయ్యాడు. ఘటనా స్థలానికి పోలీసులు చేరుకొని విచారణ చేపట్టారు. ప్రమాదవశాత్తు ఘటన జరిగిందా లేదా ఇతర కారణాల అనేది తెలియాల్సి ఉంది

మదనపల్లెలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

88 ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ

మదనపల్లె,సెప్టెంబర్ 07, మన సాక్షి:

అన్నమయ్య జిల్లా మదనపల్లెలోని జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఫిర్యాదులు స్వీకరించారు. మొత్తం వచ్చిన 88 ఫిర్యాదులలో భూ వివాదాలు 39, కుటుంబ వివాదాలు 16, ఆర్థిక వివాదాలు 12, పరిపాలనా సంబంధిత సమస్యలు 8, మోసాలు 6, న్యూసెన్స్ 3, ఇతర సమస్యలు 3, వేధింపులు 1 ఉన్నాయి. భూకబ్జాలు, వడ్డీ వేధింపులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. బాధితులకు సత్వర న్యాయం అందించాలని, సమస్యల పరిష్కారంలో అధికారుల నిర్లక్ష్యాన్ని ఏమాత్రం ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు.ఈ ఫిర్యాదులపై విచారణను వేగంగా పూర్తిచేసి, సంబంధిత నివేదికలను వెంటనే జిల్లా ప్రధాన కార్యాలయానికి పంపాలని ఎస్పీ ధీరజ్ కునుబిల్లి స్పష్టం చేశారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం

మేడ్చల్ మల్కాజిగిరి,సెప్టెంబర్ 07,మన సాక్షి:

ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పార్టీ నిరంతరం ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తుందని మల్కాజిగిరి బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు పిలుపు మేరకు, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాలతో సోమవారం వివిధ డివిజన్లకు చెందిన బీఆర్ఎస్ నాయకులు మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయానికి చేరుకున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల విఫల పాలనకు నిరసనగా, 420 హామీల అమలును కోరుతూ మల్కాజిగిరి ప్రజావాణిలో జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్య, వీధి దీపాలు, బస్తీ దవాఖానాల ఏర్పాటు, వృద్ధులకు పింఛన్లు తదితర సమస్యలను పరిష్కరించాలని కోరారు.

ఎమ్మెల్యే అరెస్టు అప్రజాస్వామికం:
అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ సోమవారం వాణి నగర్ చౌరస్తాలో బీఆర్ఎస్ శ్రేణులు నిరసన చేపట్టాయి. గౌతమ్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్, జేఏసీ వెంకన్న ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగదీశ్ గౌడ్, మేకల సునీత రాము యాదవ్, బీఆర్ఎస్ నాయకులు జేఏసీ వెంకన్న, రాము యాదవ్, చిన్న యాదవ్, విద్యార్థి విభాగం నాయకులు రామచర్ల నర్సింగ్, ప్రభాకర్ గౌడ్, బిక్షపతి, నాగేష్ గౌడ్, ప్రసాద్, మా శెట్టి అనిల్, నరహరి, శంకర్, హబీబ్, విజయ్, అనిత, లలిత, జ్యోతి, కవిత, కేబుల్ రమేష్, కిట్టు, ఉపేందర్, అనితలక్ష్మి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ చైర్మన్‌గా రెడ్డి మోహన్ ప్రమాణం

మదనపల్లి,సెప్టెంబర్ 07,మన సాక్షి:

అన్నమయ్య జిల్లా మదనపల్లి నియోజకవర్గం నిమ్మనపల్లె మండలంలోని తవళం పల్లె గ్రామంలో కొలువైన శ్రీ నేలమల్లేశ్వర స్వామి ఆలయ నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా సోమవారం నిర్వహించారు. ఆలయ చైర్మన్ గా టీడీపీ నేత, మాజీ ఎంపీపీ రామకృష్ణ కుమారుడు రెడ్డిమోహన్ ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు ముఖ్య అతిథిగా హాజరై నూతన పాలకమండలి సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.ప్రమాణ స్వీకార కార్యక్రమంలో టీడీపీ నాయకులు మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్, రాటకొండ బాబు రెడ్డి, రాటకొండ మధుబాబు,యాలగిరి దొరస్వామి నాయుడు, ఆర్ జె వెంకటేష్, చీకులబైలు సర్పంచ్ ప్రభాకర, మాజీ ఎంపిపి మల్లికార్జున, మండల్ పార్టీ ప్రెసిడెంట్ రాజన్న, సింగిల్ విండో ప్రెసిడెంట్ రమణ,మాజీ జడ్పీటీసీ రెడ్డప్ప రెడ్డి, కార్యకర్తలు, ఆలయ అధికారులు,భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అమరావతిలో టీడీపీ లీడర్ షిప్ కాంక్లేవ్

హాజరైన జగన్ మోహన్ రాజు

రాజంపేట,సెప్టెంబర్ 07,మన సాక్షి:

రాజంపేట అమరావతిలోని కేంద్ర పార్టీ కార్యాలయంలో నిర్వహించిన లీడర్ షిప్ కాంక్లేవ్ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్,రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, పొలిట్ బ్యూరో సభ్యులు, శాసనసభ్యులు, జోనల్ ఇన్చార్జ్ లు హాజరయ్యారు.ఈ సమావేశానికి రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు హాజరయ్యారు.ఈ ప్రతిష్టాత్మక కాంక్లేవ్ కార్యక్రమంలో కార్యకర్తలను ఉద్దేశించి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగించారు.

శ్రీవాలీశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు

రామసముద్రం,సెప్టెంబర్ 07, మన సాక్షి:

రామసముద్రం మండలంలోని ఆర్. నడింపల్లె గ్రామ పంచాయతీ బల్లసముద్రం గ్రామ సమీపంలోని కొండపై వెలసిన శ్రీ వాలీశ్వర స్వామివారికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు లోకనాధం దీక్షితులు ఆధ్వర్యంలో మణికంఠ దీక్షితులు సోమవారం అభిషేకాలు, అర్చనలు నిర్వహించి స్వామి వారిని పుష్పాలతో అలంకరణ చేసి తదితర పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు.పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

ప్రభుత్వ బావి నీరు అక్రమ పైపులైన్‌తో వ్యవసాయానికి వినియోగం

నర్సింహులపేట,సెప్టెంబర్ 07, మన సాక్షి:

మండల కేంద్రంలోని గ్రామ శివారులో ఉన్న ప్రభుత్వ మంచినీటి బావి నీటిని ఓ వ్యక్తి వ్యవసాయ అవసరాలకు తరలిస్తున్నారని ఆరోపిస్తూ గ్రామానికి చెందిన వేముల విజయ్‌కుమార్ సోమవారం మండల ప్రజావాణిలో ఎంపీడీవో రాంప్రసాద్‌రావుకు వినతిపత్రం అందజేశారు. ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం.. సింగరిమత్త త్రిమలేశ్వరస్వామి ఆలయం సమీపంలోని మాదిగ బావి నుంచి వైకుంఠధామం పక్కన ఉన్న వాటర్ సంప్‌కు పైపులైన్ ద్వారా మంచినీటిని సరఫరా చేస్తున్నారు.అయితే ఓ వ్యక్తి ప్రభుత్వ బావి నుంచి ప్రత్యేకంగా పైపులైన్ ఏర్పాటు చేసుకుని కొంతకాలంగా నీటిని తన వ్యవసాయ పొలానికి తరలిస్తున్నట్లు విజయ్‌కుమార్ ఆరోపించారు.అదేవిధంగా గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విద్యుత్ సౌకర్యాన్ని వ్యక్తిగత అవసరాలకు వినియోగిస్తున్నారని, అందుకు సంబంధించిన విద్యుత్ బిల్లులను పంచాయతీ నిధులతో చెల్లిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రభుత్వ మంచినీటి వనరులు,విద్యుత్ సౌకర్యం దుర్వినియోగం అవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఈ విషయంపై అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి వాస్తవాలను నిర్ధారించాలని, ప్రభుత్వ వనరుల దుర్వినియోగం జరిగినట్లు తేలితే బాధ్యులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని వేముల విజయ్‌కుమార్ కోరారు.

సీజ్ మాయాజాలం.. కార్పొరేట్ స్కూల్ బరితెగింపు

ప్రభుత్వ సీలును లేపేసిన యాజమాన్యం

ఎవరి వాటాలు ఎంత..?

గోదావరిఖని సెప్టెంబర్ 7 మన సాక్షి

రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో కార్పొరేట్ విద్యాసంస్థల అరాచకాలు బరితెగింపులు, పరాకాష్టకు చేరాయి. విద్యాశాఖ నిబంధనలు తమ జేబులో ఉన్నాయని ధీమాతో కొన్ని విద్యాసంస్థలు ఏకంగా ప్రభుత్వ అధికారులు వేసిన ముద్రలనే తొలగించి ఆటలాడుకుంటున్నారు.ప్రభుత్వ నిబంధనలు, అధికారుల ఆదేశాలు తమకేమి అవసరం లేదన్నట్లు వ్యవహరిస్తున్నారు. విద్యాశాఖ సిబ్బంది వేసిన సీజ్ మాయం చేసిన పాఠశాల ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాల వెలుపల ఓ రహస్య గదిలో భారీగా పాఠ్యపుస్తకాలు నిల్వ ఉంచి బ్లాక్ మార్కెట్ వ్యాపారం చేస్తుండగా స్థానిక ఎంఈఓ గదిని అధికారికంగా సీజ్ చేశారు. నిబంధన ప్రకారం సీజ్ చేసిన గదిని తెరవాలంటే ఉన్నతాధికారుల లిఖితపూర్వక ఉత్తర్వులు, జరిమానా రసీదులు తప్పనిసరి. కానీ ఇక్కడ ఎలాంటి అధికారిక ఉత్తర్వులు లేకుండానే గదికి వేసి ఉన్న ప్రభుత్వ సీల్ ను దొంగ చాటుగా తొలగించి పాఠశాల ఆ గదిని వాడుకుంటుంది. ఈ విషయంపై స్థానిక ఎంఈఓ ను వివరణ కోరగా గదిలో అక్రమంగా పుస్తకాలు నిల్వ ఉన్నాయనే ఫిర్యాదు మేరకు గదిని సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. సదరు పాఠశాలకు నోటీస్ ఇచ్చామని, సీజ్ చేసిన గదిని ఓపెన్ చేసుకోవడానికి ఎలాంటి అనుమతి ఇవ్వలేదని చెప్పారు. పాఠశాల ప్రిన్సిపాల్ మాత్రం ఎంఈఓ తీసుకోమన్నారు అని చెప్పడం పలు అనుమానాలకు తావిస్తుంది. ఈ వ్యవహారంలో స్థానిక అధికారిపై పలు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ అధికారిక ఉత్తర్వులు లేకుండానే సేల్ తొలగించారంటే ఈ వ్యవహారంలో వేల రూపాయలు చేతులు మారినట్లు పలువురు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.

కార్పొరేట్ పాఠశాల బరితెగింపు :

ప్రభుత్వ అధికారి సీజ్ చేసిన గదిని, దొంగ చాటున సేల్ తొలగించి అందులో ఉన్న పాఠ్య పుస్తకాలను తీసుకెళ్లడం చట్ట విరుద్ధం. వేసిన తాళం వేసినట్టే ఉంది కానీ సీల్ మాత్రం మాయమైంది. అధికారులు సీజ్ చేయడంతో తమ వ్యాపారానికి అడ్డుకట్ట పడిందని, తమ వ్యాపారానికి నష్టాలు వస్తాయని ఉద్దేశంతో బరితెగించి గదికున్న సీల్ ను తొలగించినట్లు తెలుస్తుంది.తమను ఎవరు ఏమి చేయలేరు అని, తాము ఏమి చేసిన ఏమి కాదనే ధీమాతో యాజమాన్యం వ్యవహరిస్తుంది. పాఠశాల పై అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

గదిలో ఇంకా పుస్తకాల నిల్వలు :

గది లో పుస్తకాలు నిల్వలు ఇంకా ఉన్నట్లు సమాచారం. పుస్తకాలు కావాల్సిన విద్యార్థులకు గది తాళం ఓపెన్ చేసి

అందులో నుండి తీసుకొచ్చి ఇస్తున్నారు. ప్రభుత్వ నిబంధన ప్రకారం సీల్ చేసిన వస్తువులను చట్టపరమైన ప్రక్రియ ముగిసే వరకు సీలువేసి ఉంచాలి. కానీ స్థానిక ఎంఈఓ లిఖిత పూర్వక ఉత్తరం లేకుండా తొలగించడం వెనుక దొంగచాటుగా తరలించే ప్రయత్నం ఉందని స్థానికుల ఆరోపిస్తున్నారు. ఈ విషయం పై అధికారులు సమగ్ర విచారణ జరిపితే ఎవరి వాటాలు ఎంత అని, కార్పొరేట్ పాఠశాల ఎవరి అండతో ఇంతటి చర్యకు పాల్పడిందిని, మరిన్ని నిజాలు బయటికి వచ్చే అవకాశం ఉందని విద్యా నిపుణులు చెబుతున్నారు..

బీజేపీ కార్మిక విభాగం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా మద్ది వేణుగోపాల్ రెడ్డి

మిర్యాలగూడ, సెప్టెంబర్ 07, మనసాక్షి :

భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్మిక విభాగం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నల్గొండ జిల్లా మిర్యాలగూడ కు చెందిన మద్ది వేణుగోపాల్ రెడ్డి ని నియమిస్తూ ఆ పార్టీ కార్మిక విభాగం రాష్ట్ర కన్వీనర్ అందె శ్రీనివాస్ ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా మద్ది వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. నాకు బాధ్యత అప్పగించి, నాపై విశ్వాసం ఉంచిన పార్టీ రాష్ట్ర నాయకత్వానికి హృదయ పూర్వక కృతజ్ఞతలుబ్ తెలిపారు. అలాగే నాపై నమ్మకం ఉంచి ఆశీర్వదించిన బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచందర్ రావు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి , కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కు కార్మిక విభాగం రాష్ట్ర కన్వీనర్ అందె శ్రీనివాస్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ నాపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం, వారి హక్కులు మరియు సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తానని అన్నారు. భారతీయ జనతా పార్టీ బలోపేతానికి, పార్టీ సిద్ధాంతాలు మరియు కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నా వంతు కృషి చేస్తా అన్నారు.

పోస్ట్‌కార్డు ఉద్యమానికి అపార పౌర స్పందన

- తొలిరోజే ప్రధానికి 2 వేల పోస్ట్‌కార్డులు

సూర్యాపేట,సెప్టెంబర్ 07, మన సాక్షి:

సూర్యాపేటకు సాధారణ రైలు మార్గం సాధించాలన్న ప్రజల చిరకాల ఆకాంక్ష మరోసారి బలంగా వ్యక్తమైంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి లక్ష పోస్ట్‌కార్డులు పంపాలన్న లక్ష్యంతో రైల్వే సాధన సమితి చేపట్టిన ‘పోస్ట్‌కార్డు ఉద్యమం’ తొలి రోజే విశేష ప్రజాస్పందన పొందింది. వాణిజ్య భవన్ వద్ద ఉదయం ప్రారంభమైన కార్యక్రమం సాయంత్రం 6 గంటల వరకు కొనసాగగా, వివిధ వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి కార్డులపై సంతకాలు చేశారు. తొలి రోజే సుమారు 2 వేల పోస్ట్‌కార్డులను ప్రధానమంత్రి కార్యాలయానికి పంపించారు.సూర్యాపేట రైల్వే ఉద్యమానికి సుదీర్ఘకాలంగా గొంతుకగా నిలిచిన 90 ఏళ్ల మంచాల రంగయ్య చేతుల మీదుగా ఉదయం 8 గంటలకు శిబిరానికి శ్రీకారం చుట్టారు. సూర్యాపేటకు రైలు కావాలని 13 ఏళ్ల క్రితమే అప్పటి ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్‌సింగ్‌కు లేఖ అందజేసిన రంగయ్యను నిర్వాహకులు ‘రైల్వే ఉద్యమ భీష్మాచార్యుడు’గా అభివర్ణించారు.అనంతరం సూర్యాపేట ప్రథమ పౌరురాలు, మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత తొలి పోస్ట్‌కార్డుపై సంతకం చేసి ఉద్యమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. సూర్యాపేటకు రైల్వే మార్గం సాధించేందుకు జరుగుతున్న ప్రజా ఉద్యమానికి తన సంపూర్ణ మద్దతు ఉంటుందని ఆమె ప్రకటించారు.ఈ సందర్భంగా మంచాల రంగయ్య మాట్లాడుతూ, “నాకు ఇప్పుడు 90 ఏళ్లు సమీపిస్తున్నాయి. సూర్యాపేటకు రైలు రావాలన్నది నా చిరకాల కోరిక. ఆ రైలు వచ్చిన రోజు తొలి టికెట్ నేనే కొనాలన్నది నా ఆశ. నా జీవితకాలంలో ఆ కల నెరవేరాలని కోరుకుంటున్నాను” అని అన్నారు. సూర్యాపేట రైల్వే కోసం రైల్వే సాధన సమితి చేపడుతున్న కార్యక్రమాలను ఆయన అభినందిస్తూ, లక్ష్యం సాధించే వరకు ఉద్యమాన్ని కొనసాగించాలని కోరారు. లక్ష పోస్ట్‌కార్డుల లక్ష్యాన్ని చేరుకునే వరకు ఈ కార్యక్రమాన్ని విస్తృతంగా కొనసాగించాలని రైల్వే సాధన సమితి నిర్ణయించింది.కార్యక్రమంలో రైల్వే సాధన సమితి కన్వీనర్ డేగల జనార్దన్, జేఏసీ చైర్మన్ చింతలపాటి చిన్న శ్రీరాములు, కో-కన్వీనర్ రాచూరి ప్రతాప్, నల్లపాటి అప్పారావు, లింగంపల్లి భద్రయ్య, కార్యక్రమ వ్యాఖ్యాత బిక్కుమల్ల ఉపేందర్, మామిడి అంజయ్య, కె. మంజుల, సముద్రాల రాంబాబు, పోతరాజు నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

రిజర్వ్ సిఐగా పదోన్నతి పొందిన ఎస్ఐలు..!

- శుభాకాంక్షలు తెలిపిన ఎస్పి నరసింహ

సూర్యాపేట,సెప్టెంబర్ 07,మన సాక్షి:

జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ నందు అర్ఎస్ఐలుగా విధులు నిర్వర్తిస్తున్న టి. రాజశేఖర్, కె. అశోక్ లు రిజర్వ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా ఉద్యోగోన్నతి పొందారు.ఈ సందర్భంగా ప్రమోషన్ పొందిన అధికారులు ఈరోజు సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ నరసింహని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నరసింహ ప్రమోషన్ పొందిన ఇరువురిని అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారికి స్టార్స్ ధరింపజేసి ప్రమోషన్ ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పదోన్నతి తో హోదా పెరగడంతో పాటు బాధ్యత కూడా మరింత పెరుగుతుందని, పోలీస్ శాఖకు అంకితభావంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు.. రాజశేఖర్,. అశోక్‌లు జిల్లాలో ఆర్ఎస్ఐలుగా విలువైన సేవలు అందించారని, వారి సేవలను అభినందించారు.ఈ కార్యక్రమంలో అడ్మిన్ ఆర్ఐ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయాలి

గరిడేపల్లి,సెప్టెంబర్ 07,మన సాక్షి

గరిడేపల్లి మండల కేంద్రంలో ప్రజావాణి కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయంలో మండల ఎంపీడీవో వనజకి ప్రజా పాలనలో భాగంగా ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని ఎంపీడీవో కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ హుజూర్నగర్ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటరెడ్డి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ మాజీ అధ్యక్షులు కృష్ణ నాయక్. మాజీ ప్రధాన కార్యదర్శి మల్సూర్ హలీ. నాగిరెడ్డి గీతవారి గూడెం సర్పంచ్ గొల్లపల్లి రామనాథం కలమలచెరువు సర్పంచ్ బచ్చల కూరి శీను. గ్రామ పార్టీ అధ్యక్షులు నాయకులు ఆనంద్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు..!

తుంగతుర్తి,సెప్టెంబర్ 07, మన సాక్షి:

తుంగతుర్తి మండల పరిధిలోని బిజెపి నాయకులను ముందస్తు అరెస్టు చేసి స్టేషన్కు తరలించారు.భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నారాపరాజు రామచందర్ రావు పిలుపు మేరకు రాష్ట్ర సీనియర్ ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వర్ రావు ఆదేశానుసారం ఈ రోజు విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ పదిహేను వేల కోట్ల రూపాయల విడుదల కొరకు చలో అసెంబ్లీ కార్యక్రమం కు వెళ్లకుండా ముందస్తు అరెస్టులు చేయడం దుర్మార్గం ఐన చర్య అని బిజెపి తుంగతుర్తి మండల అధ్యక్షులు నారాయణదాస్ నాగరాజు అన్నారు.అరెస్ట్ అయినవారిలో తుంగతుర్తి సర్పంచ్ మల్లెపాక సాయిబాబు, జిల్లా కౌన్సిల్ మెంబర్ కత్తుల నరేష్, మైనార్టీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రఫిక్ వార్డ్ మెంబర్స్ రవి, వెంకన్న, సందీప్, బీజేవైఎం జిల్లా నాయకులు పోడేటి సాయికృష్ణ, భరత్ తదితరులు ఉన్నారు.

నల్లజెండాలతో బిఆర్ఎస్ శ్రేణులు నిరసన

తుంగతుర్తి,సెప్టెంబర్ 07, మన సాక్షి:

తుంగతుర్తి మండల పరిధిలోని తెలంగాణ చౌరస్తా వద్ద బి.ఆర్ఎస్ పార్టీ శ్రేణులు బ్లాక్ జెండాలతో నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్ మండల నాయకులు తునికి సాయిలు గుండగాని దుర్గయ్య మల్యాలా రాములు గుడిపాటి వీరయ్యనాగమల్లు. గోపగాని వెంకన్న దశరధనాయక్

మాజీ సర్పంచ్ లు విరోజీనాయక్. యాకూ నాయక్. మాతంగి కరుణాకర్ సోమేశ్ భాస్కర్ మహేందర్ పాల్గొన్నారు.

సింగపూర్‌లో భారతీయులపై ద్వేషపూరిత వ్యాఖ్యలు..

విచారణకు ఆదేశించిన సింగపూర్ ప్రభుత్వం

న్యూఢిల్లీ: సింగపూర్‌లో స్థానిక భారతీయులను, భారత సంతతి ప్రజలను లక్ష్యంగా చేసుకుని సోషల్ మీడియాలో సాగుతున్న జాత్యహంకార, ద్వేషపూరిత వ్యాఖ్యలపై ఆ దేశ ప్రభుత్వం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇటీవల చైనా-నేపాల్ సరిహద్దుల్లో సంభవించిన ప్రకృతి వైపరీత్యంలో పలువురు సింగపూర్ పౌరులు గల్లంతైన ఘటనలతో పాటు, ఎయిర్ ఇండియాల్లో సింగపూర్ ఎయిర్‌లైన్స్ పెట్టుబడుల వ్యవహారాన్ని ముడిపెడుతూ కొంతమంది ఆన్‌లైన్‌లో భారతీయులపై తీవ్ర స్థాయిలో ద్వేషాన్ని చిమ్మడంపై సింగపూర్ ప్రధాని లారెన్స్ వాంగ్, సీనియర్ మంత్రులు కే. షణ్ముగం, లీ సీన్ లూంగ్‌లు తీవ్రంగా స్పందించారు. ఈ జాత్యహంకార వ్యాఖ్యలను “అత్యంత సిగ్గుచేటు, హేయం, ఎంతమాత్రం సహించరానివి”గా అభివర్ణించిన సీనియర్ మంత్రి కె.షణ్ముగం, వీటిపై పూర్తిస్థాయి దర్యాప్తు జరపాలని పోలీసు యంత్రాంగాన్ని ఆదేశించారు. సమాజంలో మత, జాతిపరమైన సామరస్యానికి భంగం కలిగించే ఈ పోస్టులను వెంటనే తొలగించాలని డిజిటల్ అభివృద్ధి, సమాచార మంత్రిత్వ శాఖ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లను కోరింది. ఏ ఒక్క వర్గంపైనా ద్వేషాన్ని సాధారణ అంశంగా మారనివ్వబోమని, తప్పు చేసిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని సింగపూర్ ప్రభుత్వం స్పష్టం చేసింది.

విద్యుత్ ఎస్ఈగా పెరికేటి యాదగిరి బాధ్యతలు

సూర్యాపేట, సెప్టెంబర్ 07,మన సాక్షి:

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని విద్యుత్ కార్యాలయంలో నూతన సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఎస్ఈ)గా హైదరాబాద్ నుంచి బదిలీపై వచ్చిన పెరికేటి యాదగిరి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా తెలంగాణ విద్యుత్ శాఖ బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు నూతన ఎస్ఈ పెరికేటి యాదగిరికి శుభాకాంక్షలు తెలిపారు. సూర్యాపేట జిల్లాలో విద్యుత్ శాఖ సేవలను మరింత మెరుగుపరచడంతో పాటు ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యుత్ బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ముత్యం వెంకన్న గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ బ్రహ్మేంద్రరావు, కంపెనీ సెక్రటరీ బొబ్బిలి మురళి, జిల్లా అధ్యక్షుడు గుండు పరుశురాం, కార్యదర్శి బెల్లంకొండ భరత్ కుమార్, డివిజన్ అధ్యక్షుడు ఉపేందర్, డివిజన్ కార్యదర్శి కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ వచ్చేంతవరకు మా మద్దతు

సూర్యాపేట సెప్టెంబర్ 07,మన సాక్షి:

సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ వచ్చేంతవరకు తమ పూర్తి మద్దతు ఉంటుందని సూర్యాపేట మెకానిక్ సంఘం అధ్యక్షుడు రాదేని ఆదినారాయణ అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఆటోనగర్ అన్ని యూనియన్ నాయకులు కలిసి బుల్లెట్ ట్రైన్ కోసం ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా కేంద్రం వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో బుల్లెట్ ట్రైన్ మార్గాన్ని సూర్యాపేట మీదుగా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. బుల్లెట్ ట్రైన్ సూర్యాపేట మీదుగా వస్తే జిల్లాలో రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు వ్యాపార, పారిశ్రామిక, విద్యా రంగాల అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని తెలిపారు.సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ సాధించేందుకు చేపడుతున్న ఉద్యమానికి మేరు సంఘం తరఫున అండగా ఉంటామని స్పష్టం చేశారు. ప్రజల ఆకాంక్షను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి బుల్లెట్ ట్రైన్ సూర్యాపేట మీదుగా వచ్చేలా ప్రజాప్రతినిధులు కృషి చేయాలని కోరారు. సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ వచ్చేంతవరకు ఉద్యమానికి తమ మద్దతు కొనసాగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు యాదగిరి, ప్రధాన కార్యదర్శి సొమ్ల నాయక్, కోశాధికారి సలీం, కడారి వెంకన్న, బాలయ్య, నాగిరెడ్డి, మల్లయ్య, రాంబాబు, జానీ మియా తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana.and Published at H.no.. 28 - 891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana."Editor: MALLE NAGI REDDY. RNI NO. TELTEL/2022/83470. Cell: 9666924232. gmail Id: manasakshi.in@gmail.com.

కాంగ్రెస్ ఇచ్చిన ప్రతి హామీని వెంటనే అమలు చేయాలి

సూర్యాపేట,సెప్టెంబర్ 07, మన సాక్షి:

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఆచరణకు సాధ్యం కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక వాటిని మరిచి అన్ని వర్గాల ప్రజలను నిలువు మోసం చేసిందని సూర్యాపేట జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు, మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై. వెంకటేశ్వర్లులు అన్నారు. కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనను నిరసిస్తూ బీఆర్ఎస్ నాయకులు ర్యాలీగా కలెక్టరేట్కు వచ్చి కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేసేలా చూడాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్కు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు వృద్ధులు, వికలాంగులకు పెన్షన్ పెంచలేదని, విద్యార్థినీలకు స్కూటీలు ఇవ్వలేదని, రైతులకు రైతుబందు ఎగవేసిందని విమర్శించారు. జిల్లా కలెక్టర్ స్పందించి ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను ప్రబుత్వం దుష్టికి తీసుకెళ్లి అమలుకు చర్యలు తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, బీఆర్ఎస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అంగిరేకుల నాగార్జున, మాజీ జడ్పీటీసీ జీడి భిక్షం, మాజీ ఎంపీపీ నెమ్మాది భిక్షం, పట్టణ పార్టీ ఆధ్యక్ష, కార్యదర్శులు సవరాల సత్యనారాయణ, బూర బాలసైదులు, ప్రజా ప్రతినిదులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

బిజెపి కార్యకర్తలు అరెస్ట్

గరిడేపల్లి,సెప్టెంబర్ 07,మన సాక్షి:

ఫీజు రియంబర్స్మెంట్ బకాయిల కోసం పోరాటం అక్రమ అరెస్టులు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు చెల్లించకుండా 40 లక్షల మందిని విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం జీవో 97 పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తును కాలరాస్తు విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న కాంగ్రెస్ అసమర్ధ పాలనకు వ్యతిరేకంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆదేశానుసారం బిజెపి జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి ఆదేశానుసారం చలో ఇందిరాపార్క్ కార్యక్రమానికి వెళుతున్న గరిడేపల్లి మండలంలోని బిజెపి నాయకులను కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులతో అక్రమ అరెస్టులను చేయించడం తీవ్రంగా ఖండిస్తు. ఫ్లీజ్ రియంబర్ సిమెంట్ విడుదల చేసే వరకు బిజెపి ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతుంది అక్రమంగా అరెస్టు అయిన వారిలో గరిడేపల్లి బిజెపి మండల అధ్యక్షుడు కుక్కడపు వెంకటేశ్వర్లు గౌడ్.మండల ఉపాధ్యక్షులు నర్సింగ్ నాగ సైదులు గౌడ్.కె రాములు శ్రీకాంత్ పగిడి రాధాకృష్ణ. గుగులోతు రాజు నాయక్. తదితరులు ఉన్నారు.

పెద్దమ్మ తల్లి అనుగ్రహం ప్రతి ఒక్కరు పొందాలి

చింతపల్లి,సెప్టెంబర్ 07,మన సాక్షి:

చింతపల్లి మండల పరిధిలోని తీదేడు వెంకటంపేట గ్రామంలో సోమవారం మల్లిఖార్జున యాదవ సంఘం ఆధ్వర్యంలో యాదవ సంఘం అధ్యక్షులు మర్ల యాదగిరి యాదవ్ ఇడబోయిన వెంకటయ్య యాదవ్, ఆధ్వర్యంలో పెద్దమ్మ తల్లి పండుగ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కాయితి జితేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ దాసరి శ్రీనివాస్ యాదవ్ లు హాజరై పెద్దమ్మ తల్లి ని దర్శించుకొని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉడుత శంకర్ యాదవ్,శివర్ల శంకర్ యాదవ్, దాసరి ముత్తయ్య యాదవ్, దాసరి మల్లయ్య, జక్కుల శ్రీను, ఇడమోని శ్రీను,మర్ల బచ్చయ్య యాదవ్,దాసరి వెంకటయ్య, బట్టు వెంకటయ్య , దాసరి మల్లయ్య, శివర్ల ఆంజనేయులు, జక్కుల కొండల్ ,శివర్ల రాములు, శివర్ల రమేష్ , శివర్ల అంజయ్య, శివర్ల పర్వతాలు,మర్ల మల్లయ్య,మర్ల రాములు,శివర్ల కృష్ణ,ఉడుత చిన్న వెంకటయ్య, దాసరి సత్తయ్య,మర్ల శేఖర్,మర్ల ఆంజనేయులు, మర్ల కొండల్, దాసరి శ్రీను,దాసరి వెంకటయ్య, దాసరి ముత్తయ్య,దాసరి మల్లేష్, దాసరి తిరుపతి, నున్నగోపుల శంకర్,దాసరి యాదయ్య,మర్ల యాదయ్య, దాసరి శ్రీశైలం,దాసరి వెంకటయ్య, దాసరి పెద్దయ్య, ఇడమోని శంకర్,వెంకటయ్య, రాములు,మెండే యాదయ్య, జక్కుల మల్లయ్య,ఇడమోని ఇద్దయ్య, నర్సింహ,దాసరి శ్రీనయ్య ,జక్కుల రాములు,మర్ల రామలింగం,మర్ల వెంకటయ్య, శివర్ల శంకర్ ,శివర్ల పర్వతాలు, శివర్ల వెంకటయ్య,ఉడుత రాము, మర్ల యాదయ్య,భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ప్రజాపాలన ముసుగులో కాంగ్రెస్ నిర్బంధ పాలన

గరిడేపల్లి,సెప్టెంబర్ 07,మన సాక్షి:

అసెంబ్లీలో పలికి పోనీయకుండా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను, ఎమ్మెల్సీలను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేయడంపై తెలంగాణ వ్యాప్తంగా నిరసనలకు బీఆర్ఎస్ పార్టీ పిలుపునిచ్చిన నేపథ్యంలో గరిడేపల్లి మండల కేంద్రంలోని రోడ్డులో ధర్నాలు హుజూర్నగర్ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకటరెడ్డి మాజీ మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణ నాయక్ మరియు ఇతర ముఖ్య నాయకులు ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలపై అనుచితంగా ప్రవర్తించిన పోలీసుల తీరును ఖండిస్తూ నిరసనకు దిగారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు సర్పంచ్లు బచ్చల కురి శీను బొల్లెపల్లి రామనాథం బి ఆర్ఎస్ నాయకులు మల్సూర్ హలి. కీత రామారావు నాగిరెడ్డి పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

బస్టాండ్లో ప్రయాణికులకు వసతులు కల్పించాలి

గరిడేపల్లి, సెప్టెంబర్ 07,మన సాక్షి:

గరిడేపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ను తక్షణమే అభివృద్ధి చేసి ప్రయాణికులకు కనీస వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఎం ఆర్ పి ఎస్. బి ఆర్ఎస్ ఏ ఐ టి యు సి. ఎం ఎస్ పి తో పాటు వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సోమవారం బస్టాండ్ ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్ర ఇరిగేషన్, సివిల్ సప్లై శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి దత్తత గ్రామంగా గరిడేపల్లికి గుర్తింపు ఉన్నప్పటికీ, గ్రామంలో అనేక ప్రధాన సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదన్నారు. ముఖ్యంగా గ్రామంలో గ్రంథాలయం లేకపోవడంతో పాటు, 26 సంవత్సరాలుగా బస్టాండ్ సౌకర్యాలు మెరుగుపడకపోవడం బాధాకరమన్నారు. కార్యక్రమంలో ఎం ఆర్ పి ఎస్ గరిడేపల్లి మండల అధ్యక్షులు కొత్తపల్లి రవి, హుజూర్నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి, ఏఐటీయూసీ మండల అధ్యక్షులు బెజ్జం రమేష్, బి ఆర్ ఎస్ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు ప్రధాని సైదులు, మాజీ చైర్మన్ శంబిరెడ్డి, జై భీమ్ కమిటీ ప్రధాన కార్యదర్శి నకిరేకంటి రవి, ఎం ఆర్ పి ఎస్ నాయకులు ఆలంపల్లి శేఖర్, పిట్ట నాగరాజ్,నాయకులు షేక్ మన్సూర్ అలీ, తెలంగాణ మలిదశ ఉద్యమకారులు పెండెం ధనయ్య గౌడ్, పెండెం వినోద్, ఎం ఆర్ పి ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పిట్ట వెంకటేష్, నకిరేకంటి సతీష్, మచ్చ మట్టయ్య, కొత్తపల్లి పవన్, మచ్చ ఆదాం తదితరులు, ప్రయాణికులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ వైఫల్యాలపై బిఆర్ఎస్ శంఖారావం

గుర్రంపోడు, సెప్టెంబర్ 07,మన సాక్షి :

ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలు, 420 హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బిఆర్ఎస్ నాయకులు తీవ్రంగా మండిపడ్డారు. నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ పిలుపు మేరకు, గుర్రంపోడు బిఆర్ఎస్ మాజీ మండల పార్టీ అధ్యక్షులు నాగులవంచ తిరుపతిరావు ఆధ్వర్యంలో సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరుగుతున్న 'ప్రజా పాలన' కార్యక్రమంలో అధికారులకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా మాజీ వైస్ ఎంపీపీ వజ్జ ధనుంజయ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు గడుస్తున్నా రైతులు, మహిళలు, యువత, నిరుద్యోగుల సమస్యలను పట్టించుకోకుండా మోసం చేసిందని ధ్వజమెత్తారు. ఇచ్చిన హామీలన్నీ అమలు చేసే వరకు ప్రజల పక్షాన బిఆర్ఎస్ పోరాటం ఆపబోదని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ ముఖ్య నాయకులు, సర్పంచ్లు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు

నీళ్ల విషయంలో తెలంగాణ ప్రభుత్వం రైతులకు ద్రోహం..!

- కేఎల్ఐ ద్వారా డిండి ప్రాజెక్టును నింపాలి

చింతపల్లి, సెప్టెంబర్ 07,మన సాక్షి:

నీళ్ల విషయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు , మోసం చేస్తోందని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ తీవ్రంగ మండిపడ్డారు. సోమవారం డిండి మండల కేంద్రంలో ఆయకట్టు రైతులతో బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టారు. డిండి ప్రాజెక్టును కే ఎల్ ఐ ద్వారా నింపి, డిండి ఆయకట్టు రైతులకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కే ఎల్ ఐ ద్వారా డిండి ప్రాజెక్టును నింపిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్కే దక్కుతుందని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం హయాంలో సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇచ్చి రైతుల పొలాలకు నీరు అందించిందని తెలిపారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం డిండి ప్రాజెక్టు, ఆయకట్టు రైతుల సమస్యలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. డిండి ప్రాజెక్టును కే ఎల్ ఐ ద్వారా వెంటనే నింపి, ఆయకట్టు రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.నాగార్జున సాగర్కు చుక్క నీరు రాకుండా పోతిరెడ్డిపాడు ద్వారా నీటిని తరలించడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. నాగార్జున సాగర్ నిండేంత వరకు పోతిరెడ్డిపాడు ద్వారా నీటిని తరలించడానికి వీల్లేదని స్పష్టం చేశారు.ఎవరి ఆదేశాలతో పోతిరెడ్డిపాడు నుంచి నీటిని తరలిస్తున్నారో తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని రమావత్ రవీంద్ర కుమార్ డిమాండ్ చేశారు.బిఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాజీనేని వెంకటేశ్వర్ రావు అధ్యక్షతన జరిగిన ఈ మహాధర్నాలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యా నాయక్, నేనావత్ కిషన్ నాయక్, పిఎసిఎస్ చైర్మన్లు పల్లా ప్రవీణ్ రెడ్డి,మాధవరం శ్రీనివాస్ రావు,సర్పంచులు మల్ రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి,కృష్ణయ్య, పట్టణ అధ్యక్షులు గిరమోని శ్రీను, రామావత్ వెంకట్రామ్, తండు వెంకటయ్య,బొడ్డుపల్లి జయంత్, నాయకులు, కార్యకర్తలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

డీజేలకు నో పర్మిషన్.!

గరిడేపల్లి,సెప్టెంబర్ 07,మన సాక్షి:

శబ్ద కాలుష్యాన్ని నియంత్రించేందుకు డీజేలకు అనుమతులు ఇవ్వబోమని గరిడేపల్లి ఎస్సై బత్తిని శ్రీకాంత్ గౌడ్ స్పష్టం చేశారు. గరిడేపల్లి మండలంలోని డీజే యజమానులను పోలీస్స్టేషన్కు పిలిపించి ఆయన కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ, అధిక శబ్దంతో డీజేలు నిర్వహించడం వల్ల వృద్ధులు, చిన్నారులు, అనారోగ్యంతో ఉన్నవారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా గుండె సంబంధిత సమస్యలు ఉన్నవారికి అధిక శబ్దం ఇబ్బందికరంగా మారే అవకాశం ఉందన్నారు.
పెళ్లిళ్లు, శుభకార్యాలు, వివిధ సామాజిక కార్యక్రమాలు, ఊరేగింపులు తదితర కార్యక్రమాల్లో డీజేలు ఏర్పాటు చేయరాదని ఎస్సై సూచించారు. శబ్ద కాలుష్యానికి సంబంధించిన నిబంధనలను ఉల్లంఘిస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని ఆయన స్పష్టం చేశారు.

మానసిక ప్రశాంతతతో పాటు శారీరక ఆరోగ్యం

నడిగూడెం, సెప్టెంబర్ 07, మన సాక్షి :

ధ్యానం ద్వారా మానసిక ప్రశాంతతతో పాటు శారీరక ఆరోగ్యం మెరుగుపడుతుందని తహసీల్దార్ ఎల్. మంగ అన్నారు. నడిగూడెం మండలశీ లో నీ వల్లాపురం , జక్కేపల్లి సరిహద్దులో ఉన్న గరుడ పిరమిడ్ లో సోమవారం నిర్వహించిన ధ్యాన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ నిత్య జీవితంలో ఎదురయ్యే ఒత్తిడి,ఆందోళనను తగ్గించుకోవ డానికి ధ్యానం ఎంతో ఉపయోగకరమన్నారు.ప్రతిరోజూ కొంత సమయం కేటాయించి ధ్యానం చేయడం వల్ల మనస్సు ప్రశాంతంగా ఉండటంతో పాటు ఏకాగ్రత,జ్ఞాపకశక్తి పెరుగుతాయని తెలిపారు. ధ్యానం వల్ల కోపం, ఆందోళన తగ్గి సానుకూల ఆలోచనలు పెరుగుతాయని,ఆరోగ్యకరమైన జీవనశైలికి ఇది ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ రోజువారీ జీవితంలో ధ్యానాన్ని ఒక భాగంగా చేసుకోవాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో ఎస్ ఐ తేజస్విని, సీనియర్ పిరమిడ్ మాస్టర్ అచ్చిరెడ్డి, ధ్యానులు తదితరులు పాల్గొన్నారు.